http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

బుధవారం 3 జూన్ 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5     వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## సంక్షేమం, అభివృద్ధికి
# సమ ప్రాధాన్యం



- తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నాం
- రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం
- తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నామని వెల్లడి
- పేదలను అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేయాలని నిర్ణయించామన్న సీఎం

హైదరాబాద్

రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ కోటి రత్నాలవీణ అన్న రేవంత్ రెడ్డి, పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది అన్న కాళోజీ మాటలను గుర్తు చేశారు. కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర హితం కోసం శ్రమిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్, సోనియా గాంధీకి ధన్యవాదాలు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదన్న రేవంత్, ప్రభుత్వం అంటే నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వమన్న సీఎం, గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నామని స్పష్టం చేశారు. రైతులను - మిగతా 3లో



### రుద్రమ్-2 క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన రక్షణశాఖ

- అత్యంత కచ్చితత్వంతో లక్ష్య ఛేదన
- సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానం నుంచి రుద్రమ్-2 క్షిపణి ప్రయోగం
- అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించిన క్షిపణి



### బ్లాక్ అండ్ వైట్ సూట్ వేసుకోవడానికి కారణం ఇదే

- డ్రెస్‌కోడ్‌పై సీఎం విజయ్ క్లారిటీ!
- ముఖ్యమంత్రి అయ్యాక విజయ్ తొలి బహిరంగ సభ
- డీఎంకే దుష్ట శక్తి, అన్నాడీఎంకే పతనమైన శక్తి అంటూ ప్రతిపక్షాలపై సీఎం ఫైర్!
- తమిళనాడు ప్రజలు తనను కేవలం ముఖ్యమంత్రిని చేయలేదు
- రాష్ట్రానికి 'ప్రథమ సేవకుడిని' చేశారు




## నిరుద్యోగులకు
# గుడ్‌న్యూస్

- 290 పోస్టుల భర్తీకి మూడు నోటిఫికేషన్లు విడుదల
- నిరుద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పిన ప్రభుత్వం
- వివిధ శాఖల్లో 290 పోస్టుల భర్తీకి మూడు నోటిఫికేషన్లు విడుదల చేసిన టీజీపీఎస్సీ
- ఈనెల 6 నుంచి జులై 17 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ


హైదరాబాద్

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేళ నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. వివిధ శాఖల్లో టీజీపీఎస్సీ 290 పోస్టుల భర్తీకి మూడు నోటిఫికేషన్లు జారీ చేసింది. రోడ్ల భవనాల శాఖలో సివిల్ విభాగంలో 222 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింది. ఈ పోస్టులకు ఈనెల 6వ తేదీ నుంచి వచ్చే నెల 13వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దరఖాస్తు - మిగతా 3లో

## కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా సిద్ధరామయ్య నియామకం

### సీడబ్ల్యూసీ సభ్యుడిగా సిద్ధరామయ్యను నియమించిన అధిష్ఠానం

కర్ణాటక సీఎం పదవికి రాజీనామా చేసిన సిద్ధరామయ్యకు కాంగ్రెస్ పార్టీ కీలక పదవి ఇచ్చింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సభ్యుడిగా నియమించింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు.



## తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా
# తప్పులేదు



- తెలంగాణ కాంగ్రెస్ నేతలపై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆగ్రహం
- రాష్ట్రానికి అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదని ధ్వజం
- తెలంగాణలో ప్రజలు నమ్మేవరకు పనిచేస్తామని ప్రకటన
- తెలంగాణలో జనసేన ఉంటుంది - మేం పోటీచేసి తీరుతాం
- 2029 ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తుందని ప్రకటన
- బీజేపీ తనతో కలిసి వస్తుందో లేదో తెలియదని వెల్లడి
- జాతీయ పార్టీ కాంగ్రెస్ ప్రాంతీయ వాదం మాట్లాడవచ్చా



### 'మక్కల్ శక్తి అయ్యక్కం' అన్నామలై కొత్త పార్టీ పేరు ఇదేనా?

- పుట్టినరోజు నాడే ముహూర్తమా?
- అన్నామలై కొత్త పార్టీని పెట్టబోతున్నట్లు తమిళనాడులో జోరుగా ప్రచారం
- తన పుట్టిన రోజు నాడు కొత్త పార్టీని స్థాపిస్తారని ఊహాగానాలు
- మరో రెండు రోజుల్లో రానున్న క్లారిటీ

## మహిళా శక్తి
# సూపర్ బజార్లు

- స్వయం సహాయక సంఘాల మహిళలకు తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త అందించింది
- వారితో సూపర్ బజార్లను ఏర్పాటు చేయించనుంది
- మహిళా సంఘాలకు వీటి బాధ్యతలను అప్పగించనుంది
- మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.
- ఖమ్మం జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ చేపట్టనున్నారు.



హైదరాబాద్

డ్వాక్రా మహిళలకు చేయూత అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక కొత్త కార్యక్రమాలను చేపడుతోంది. అందులో భాగంగా మరో ముందడుగు వేసింది. ఇప్పటికే మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ బస్సులు నడుస్తుండగా.. వారిని ప్రోత్సహించేందుకు మరో ప్రణాళిక రచించింది. అదేంటంటే.. - మిగతా 3లో

## భారత్-నేపాల్ సరిహద్దు వివాదం

- మూడో పక్షం జోక్యానికి నో ఛాన్స్?
- నేపాల్‌తో బార్డర్ విషయంపై స్పందించిన భారత్
- పొరుగు దేశం నేపాల్‌తో సరిహద్దు వివాదాల పరిష్కారానికి తృతీయ పక్షాలు అవసరం లేదని వెల్లడి
- ఇరు దేశాల ద్వైపాక్షిక యంత్రాంగాలు ఉన్నాయన్న ఇండియా



# 'మక్కల్ శక్తి అయ్యక్కం'

# అన్నామలై కొత్త పార్టీ పేరు ఇదేనా?

తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె. అన్నామలై కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ఆ రాష్ట్రంలో జోరుగా ప్రచారం జరుగుతోంది. కాషాయ పార్టీని వీడి తన పుట్టిన రోజున (జూన్ 4న) అన్నామలై 'మక్కల్ శక్తి అయ్యక్కం' పేరిట కొత్త పార్టీని స్థాపించబోతున్నట్లు తమిళనాడు చర్చ మొదలైంది. అన్నామలై బీజేపీలో అసంతృప్తితో ఉన్నారని వస్తున్న ఊహాగానాల నడుమ ఈ వార్తలు వెలువడ్డాయి. అయితే ఇదే విషయంపై అన్నామలైను చెన్నై విమానాశ్రయంలో మీడియా ప్రశ్నించగా, రెండు రోజుల్లో తన వైఖరిని స్పష్టం చేస్తానని సమాధానమిచ్చారు. దీంతో అన్నామలై విజయ్‌లా కొత్త పార్టీ పెడతారా? లేదంటే బీజేపీలోనే కొనసాగుతారా? అనే విషయం మరికొద్ది రోజుల్లో తేలిపోనుంది.



**తమిళనాడులో మరోసారి రాజకీయ ఉత్కంఠ**

ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు త్రిభాషా విధానాన్ని అమలు చేయడంపై సీబీఎస్ఈ చేసిన ప్రకటనను అన్నామలై వ్యతిరేకించడం, ఆ నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేయడం వంటి అంశాలు ఆయన తన సొంత పార్టీని ప్రారంభించేందుకు సన్నద్ధమవుతూ కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారనే ఊహాగానాలకు మరింత ఆజ్యం పోశాయి. దీంతో తమిళనాడులో మరోసారి రాజకీయ వేడి రాజుకుంది.

**డీఎంకేపై దూకుడుగా**

2021లో తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అన్నామలై అప్పటి అధికార డీఎంకే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ అనేక సమావేశాలు నిర్వహించారు, అలాగే 'ఎన్ మణ్ ఎన్ మక్కల్' (నా నేల, నా ప్రజలు) పేరిట పాదయాత్ర చేశారు. డీఎంకే ప్రభుత్వంలో అవినీతి జరుగుతోందంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ విమర్శలు ప్రజల్లో బాగా చర్చనీయాంశం అయ్యాయి. దీని ఫలితంగా అన్నామలైపై డీఎంకే పరువునష్టం దావా కూడా వేసింది. 2021లో జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం టీటీవీ దినకరన్, మాజీ ముఖ్యమంత్రి ఓ. పన్నీర్‌సెల్వంలను అన్నాడీఎంకేలోకి తీసుకురావడంలో కూడా అన్నామలై కీలక పాత్ర పోషించారు.

**బీజేపీతో విభేదాలు ఎప్పుడు మొదలంటే?**

2026 తమిళనాడు శాసనసభ ఎన్నికలకు ముందు అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకోవాలని బీజేపీ నిర్ణయించింది. ఆ సమయంలో అన్నామలైని తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించింది. నైనార్ నాగేంద్రన్‌ను కొత్త బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించింది. తన స్థానంలో నాగేంద్రన్‌ను రాష్ట్ర బీజేపీ చీఫ్‌గా నియమించినప్పటి నుంచి ఆయన బీజేపీతో అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొనట్లేదు. ఈ అంతర్గత విభేదాలకు నిదర్శనంగానే ఇటీవల జరిగిన తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయకూడదని అన్నామలై నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అన్నామలై పోటీ చేయాలని బీజేపీ జాతీయ నాయకత్వం పదేపదే పట్టుపట్టినప్పటికీ, ఆయన ఆ అభ్యర్థనను పూర్తిగా తిరస్కరించారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి మూడో స్థానానికి పరిమితం అయ్యింది. బీజేపీ కేవలం ఒక్క నియోజకవర్గంలో మాత్రమే విజయం సాధించింది. ఈ నేపథ్యంలో అన్నామలై తన పుట్టినరోజున (జూన్ 4వ తేదీన) 'మక్కల్ శక్తి అయ్యక్కం' అనే తాత్కాలిక పేరుతో ఒక కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించనున్నారని గత వారం రోజులుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే అన్నామలైకి పార్టీలో మరింత కీలకమైన బాధ్యతలు అప్పగించే అవకాశం ఉండడంతో ఆయన పార్టీని వీడే అవకాశం లేదని బీజేపీకి చెందిన ఒక వర్గం తెలిపింది. విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగంకు ప్రత్యామ్నాయంగా అన్నామలై కొత్త పార్టీని స్థాపించాలని కోయంబత్తూరులోని ఆయన మద్దతుదారులలో కొందరు అభిప్రాయపడుతున్నారు. కోయంబత్తూరు వీధుల్లో అన్నామలై ఫొటోలతో ఉన్న పోస్టర్లను పెట్టారు.

**మంచి ఉద్యోగాన్ని వదులుకుని!**

ఐపీఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసిన అన్నామలై కొన్నేళ్ల క్రితం బీజేపీలో చేరారు. అనతి కాలంలో పార్టీపై పట్టు సాధించి తమిళనాడు బీజేపీ యూనిట్‌కు అధ్యక్షుడు అయ్యారు. ఆ తర్వాత విపక్షాలను ఎండగడుతూ పార్టీని ముందుకు తీసుకెళ్లారు. అయితే తాజాగా ఆయన కాషాయ పార్టీని వీడనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒక వేళ అన్నామలై బీజేపీని వీడితే ఆ పార్టీని చాలా నష్టమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# 'బ్లాక్ అండ్ వైట్ సూట్ వేసుకోవడానికి కారణం ఇదే'

ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న హార్స్ ట్రేడింగ్ ఆరోపణలను తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తీవ్రంగా ఖండించారు. అసలు డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలే తెరవెనుక చేతులు కలిపి తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కుట్రలు చేశాయని ఆరోపించారు. మే 10న తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం విజయ్ తొలిసారిగా తిరుచ్చిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీపై, ప్రభుత్వంపై నిరంతరం విమర్శలు గుప్పిస్తున్న డీఎంకేపై విజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎంకే అనుసరిస్తున్న 'కుటుంబ రాజకీయాల' వల్లే ఆ పార్టీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసిందని ఎద్దేవా చేశారు. తమిళనాడు ప్రజలు తనను కేవలం ముఖ్యమంత్రిని చేయలేదని, రాష్ట్రానికి 'ప్రథమ సేవకుడిని' చేశారని భావోద్వేగంగా పేర్కొన్నారు. డీఎంకే తమను ఎంతగా వ్యతిరేకిస్తే అది రాబోయే రోజుల్లో తమ పార్టీకే రాజకీయంగా మరింత మేలు చేకూరుస్తుందని విజయ్ ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఎఖ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న విపక్షాల తీరును తప్పుపట్టారు. ఎన్నికల్లో కులం, మతం, ఓటుకు నోటు వంటి అడ్డంకులను తమ పార్టీ బద్దలు కొట్టిందని తెలిపారు.

**సూట్ ఎందుకంటే?**



తమిళనాడు ఎన్నికల్లో ఘన విజయం సాధించి ముఖ్యమంత్రి అయ్యాక విజయ్ బ్లాక్ అండ్ వైట్ సూట్‌లోనే కనిపిస్తున్నారు. ఆయన అన్ని అధికారిక కార్యక్రమాలకు ఆ డ్రెస్? కోడ్?లోనే హాజరవుతున్నారు. అయితే ఈ సభకు మాత్రం విజయ్ సూట్?లో కాకుండా వైట్ ఔట్?ఫిట్?లో వచ్చారు. దీంతో 'బహిరంగ సభకు సూట్‌లో ఎందుకు రాలేదు?' అని ఒకరు అడిగారు. దీనికి విజయ్ జవాబిచ్చారు. ఆయన ఎందుకు బ్లాక్ అండ్ వైట్ సూట్ ధరిస్తున్నారో స్పష్టతనిచ్చారు. తాను అన్ని విషయాల్లో పారదర్శకంగా, నిరాడంబరంగా ఉంటానని చెప్పేందుకే అలా వైట్ అండ్ బ్లాక్ సూట్ వేసుకుంటున్నట్లు చెప్పారు. అలాగే అది ఉన్నతాధికారులు మాత్రమే వేసుకునే డ్రెస్ కోడ్ కాదు కదా? అంటూ సరదాగా అన్నారు.

**డీఎంకే రియాక్షన్!**

విజయ్ ఆరోపణలపై డీఎంకే స్పందించింది. ఆయన ఇంకా ఎన్నికల ప్రచారం మూడ్?లోనే ఉన్నారని, రాష్ట్రానికి బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి మూడ్?లోకి రావాలని డీఎంకే నాయకుడు డాక్టర్ ఎజిలన్ నాగనాథన్ ఎద్దేవా చేశారు. తిరుచ్చి బహిరంగ సభలో టీవీకే అధినేత విజయ్ ప్రసంగం తర్వాత ఆయన తమిళనాడు ముఖ్యమంత్రిగా మాట్లాడుతున్నారా? లేదా ఒక పార్టీ నాయకుడిగా మాట్లాడుతున్నారా? అనే విషయం ప్రజలను గందరగోళానికి గురిచేసిందని ఆయన పేర్కొన్నారు. "ముఖ్యమంత్రి విజయ్ ఇంకా ప్రచార ధోరణిలోనే ఉన్నారు. ఆయన ప్రతిపక్ష పార్టీ నాయకుడిగానో లేదా రాజకీయ పార్టీ నాయకుడిగా ఉన్నట్లు కనిపిస్తోంది. కానీ విజయ్ ముఖ్యమంత్రి ధోరణిలోకి మారాలి. ప్రజలు ఆయనకు ఓటు వేసి పూర్తి అధికారాన్ని ఇచ్చారు. ఆ అధికారంతో తమిళనాడు ప్రజల కోసం ఏమి చేస్తారో చెప్పాలి. దానికి బదులుగా, ఆయన అధికారంలోకి రాకముందు ఉపయోగించిన అవే ఉపన్యాసాలు, ఎన్నికల వ్యూహాలను పునరావృతం చేస్తున్నారు" అని సోమవారం చెన్నైలో మీడియా సమావేశంలో అన్నారు.

# భారత్-నేపాల్ సరిహద్దు వివాదం

నేపాల్, భారత్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న సరిహద్దు వివాదాల పరిష్కారానికి చైనా, యూకేల ప్రమేయం ఉండాలని నేపాల్ ప్రధాని బాలేంద్ర షా చేసిన వ్యాఖ్యలపై ఇండియా స్పందించింది. నేపాల్‌తో ఉన్న సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడంలో తృతీయ పక్షాల పాత్రను భారత్ తిరస్కరించింది. సరిహద్దు సమస్యకు సంబంధించిన అన్ని అంశాలను పరిష్కరించుకోవడానికి ఇరు పక్షాలు ద్వైపాక్షిక యంత్రాంగాలను ఏర్పాటు చేసుకున్నాయని తెలిపింది. భారత్- నేపాల్ బార్డర్‌లో దాదాపు 98 శాతం గుర్తించామని పేర్కొంది. ఈ మేరకు వారాంతపు ప్రెస్ మీట్‌లో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వ్యాఖ్యానించారు. "సరిహద్దు విషయాలకు సంబంధించిన అన్ని అంశాలను పరిష్కరించుకోవడానికి భారత్, నేపాల్ కృషి చేస్తున్నాయి. అందుకోసం ఇరుదేశాలు ద్వైపాక్షిక యంత్రాంగాలను ఏర్పాటు చేసుకున్నాయి. భారత్- నేపాల్‌ల మధ్య సరిహద్దు సమస్య పరిష్కారంలో విషయంలో ఏ మూడో పక్షానికీ తావులేదు. ఇరుదేశాల సరిహద్దుకు సంబంధించి నేపాల్ ప్రధాని బాలేంద్ర షా చేసిన వ్యాఖ్యలను, అలాగే ఈ విషయంపై నేపాల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ప్రకటనను పరిశీలించాం. భారత్-నేపాల్ సరిహద్దులో దాదాపు 98 శాతం గుర్తించాం. కొన్ని అపరిష్కృత విభాగాలు ఉన్నాయి. గండక్ నది ప్రవాహ మార్గం మారడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా ప్రస్తుతం సంయుక్తంగా మ్యాపింగ్ చేస్తున్న సరిహద్దులోని గుర్తించిన విభాగాల్లో ఆక్రమణలు, నో మ్యాన్స్ ల్యాండ్‌లోకి చొరబాటు కేసులు కూడా ఉన్నాయి." ఈయూ-పాకిస్థాన్ వ్యూహాత్మక చర్చల 8వ రౌండ్ అనంతరం జారీ చేసిన సంయుక్త పత్రికా ప్రకటనలో జమ్మూకశ్మీర్‌కు



సంబంధించిన ప్రస్తావనలను తీసుకురావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి హక్కు లేనివారు భారతదేశ అంతర్గత వ్యవహారాలపై వ్యాఖ్యానించకుండా ఉండాలని తెలిపారు. కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమని, అవి దేశం నుంచి విడదీయరానివని పేర్కొన్నారు.

**చర్చలు, దౌత్యం ద్వారానే శాంతి : రణధీర్ జైస్వాల్**

లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడులపైనా రణధీర్ జైస్వాల్ స్పందించారు. భారత్ పశ్చిమాసియా ప్రాంతంలోని పరిణామాలను నిశితంగా గమనిస్తోందన్నారు. శాంతి, స్థిరత్వం కోసం చర్చలు, దౌత్యమే మార్గమని తాము చెబుతూనే ఉన్నామని స్పష్టం చేశారు. మరోవైపు, అమెరికాలో అక్రమంగా నివసిస్తూ వాణిజ్య ట్రక్ డ్రైవర్లుగా పనిచేస్తున్న 30 మంది భారతీయులను అక్కడి అధికారులు అరెస్టులు చేయడంపైనా వివరణ ఇచ్చారు. భారత్ అక్రమ వలసలను ఏ విధంగానూ సమర్థించదని గుర్తు చేశారు. బహిష్కరణ కేసులు తమ దృష్టికి వచ్చినప్పుడల్లా అమెరికాకు సహకరిస్తామని చెప్పారు. అలాగే భారత్, బంగ్లాదేశ్‌లు 54 నదులను పంచుకున్నాయని చెప్పారు. ఈ నదులన్నింటికీ సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి ఇరు దేశాల వద్ద ఒక ఉమ్మడి నదుల కమిషన్, ఒక వ్యవస్థీకృత ద్వైపాక్షిక యంత్రాంగం ఉందని వెల్లడించారు. వెనిజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ భారత పర్యటన గురించి వివరాలకు పంచుకున్నారు రణధీర్ జైస్వాల్. ఆమె జూన్ 1న జరగాల్సిన అంతర్జాతీయ బిగ్ క్యాట్స్ అలయన్స్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు భారత పర్యటనకు రావాల్సి ఉండగా, అది వాయిదా పడిందని వెల్లడించారు. ఇప్పుడు డెల్సీ రోడ్రిగ్జ్ జూన్ 3- 7 వరకు భారత్‌లో అధికారిక పర్యటన చేస్తారని తెలిపారు. తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగ్జ్ గతంలో వెనిజువెలా విదేశాంగ మంత్రిగా, ఆ దేశ ఉపాధ్యక్షురాలిగా పలుమార్లు భారత్‌లో పర్యటించారని చెప్పారు. ఇది ఆమె ఆరో భారత పర్యటనని పేర్కొన్నారు. "ఈ పర్యటన సందర్భంగా తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగ్జ్ ప్రధాని మోదీతో చర్చలు జరుపుతారు. భారత్- వెనిజువెలా సంబంధాలపై ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అలాగే ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు, ఔషధాలు, ఆరోగ్య సంరక్షణ, రవాణా, పునరుత్పాదక ఇంధనం వంటి రంగాల్లో మరింత సహకారానికి మార్గాలను అన్వేషిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా మోదీ, రోడ్రిగ్జ్ భారతదేశంలోని పలు ప్రాంతాలను సందర్శిస్తారు. ఇంధనం, పెట్టుబడుల విషయంలో భారత్ వెనిజువెలాకు ఒక ముఖ్యమైన భాగస్వామి. భారత ప్రభుత్వ రంగ సంస్థలు వెనిజువెలా ఇంధన రంగంలో గణనీయమైన పెట్టుబడులు పెట్టాయి. అవి తమ ఉనికిని మరింత పటిష్ఠం చేసుకోవడానికి అవకాశాల కోసం అన్వేషిస్తున్నాయి" అని రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.

## రుద్రమ్-2 క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన రక్షణశాఖ



స్వదేశీ రక్షణ రంగంలో భారత్ మరో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఓ), వైమానిక దళం సంయుక్తంగా 'రుద్రమ్-2' క్షిపణిని విజయవంతంగా పరీక్షించాయి. గగనతలం నుంచి ఉపరితల లక్ష్యాలను ఛేదించే ఈ క్షిపణిని సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానం నుంచి ప్రయోగించినట్టు రక్షణశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జరిపిన పలు రకాల పరీక్షల్లో రుద్రమ్?-2 క్షిపణి అన్ని ప్రమాణాలను అందుకున్నట్టు వెల్లడించారు. క్షిపణి ప్రయోగం తర్వాత మార్గాన్ని స్వయంగా నిర్ణయించుకుని అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించినట్టు పేర్కొన్నారు. ఒడిశాలోని చాందీపుర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్‌లో ఈ పరీక్షను నిర్వహించారు. క్షిపణి ప్రయోగం విజయవంతం కావడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. డీఆర్?డీఓ, వైమానిక దళం, క్షిపణి తయారీలో పాలుపంచుకున్న ఇతర సంస్థలను ఆయన ప్రశంసించారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

## రెండు బస్సులు ఢీకొని ఏడుగురు మృతి!

గుజరాత్ సూరత్ జిల్లాలోని బర్డోలి తహసీల్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గుజరాత్-మహారాష్ట్ర రహదారిపై రెండు బస్సులు ఢీకొనడంతో ఏడుగురు మరణించగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారు.

**ప్రమాదం ఎలా జరిగింది?**

మరోవైపు, ప్రమాదానికి సంబంధించిన వివరాలను సూరత్ రూరల్ ఐజీ ప్రేమ్ వీర్ సింగ్ వెల్లడించారు. "బర్డోలీ నుంచి వ్యారా వైపు వెళ్లే మార్గంలో ఈ దుర్ఘటన జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న ఒక బస్సు స్టీరింగ్ పై నియంత్రణ కోల్పోవడంతో డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న మరో బస్సును ఢీకొట్టింది. ఫలితంగా ఒక బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. గాయపడిన వారిని బర్డోలీలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి పంపాం" అని ప్రేమ్? వీర్? తెలిపారు.

**ఈ దుర్ఘటనపై విచారం వ్యక్తం చేసిన ప్రధాని**

మరోవైపు, ప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున ఎక్స్-గ్రేషియా ప్రకటించారు. "గుజరాత్‌లోని సూరత్ జిల్లాలో జరిగిన దుర్ఘటన చాలా బాధాకరం. ఈ కష్టసమయంలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడిన వారు వీలైనంత త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి, అధికారులు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నారు" అని మోదీ ఎక్స్? పోస్ట్‌లో పేర్కొన్నారు.

**ప్రాణనష్టం జరగడం హృదయ విదారకరం : రాష్ట్రపతి**

గుజరాత్ రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టం అత్యంత హృదయ విదారకమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. "సూరత్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టం జరిగిందన్న వార్త అత్యంత హృదయ విదారకం. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ముర్ము ఎక్స్?లో పోస్ట్ చేశారు.

**వెంటనే స్పందించిన పోలీసులు**

అయితే, ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే బర్డోలి అగ్నిమాపక శాఖ బృందం, స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం, ఘటనా స్థలంలో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి దర్యాప్తు జరుగుతుందని అధికారులు తెలిపారు. సూరత్ రూరల్ ఎస్పీ రాజేశ్? గఢియా మాట్లాడారు. "ఈ రోజు సాయంత్రం సుమారు 4:00 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఇందులో రెండు మహారాష్ట్ర ప్రభుత్వ బస్సులు, నీటి ట్యాంకర్‌ను లాగుతున్న ఒక ట్రాక్టర్‌తో సహా మూడు వాహనాలు పాలుపంచుకున్నాయి. బస్సుల్లో ఒకటి సూరత్ నుంచి మహారాష్ట్రలోని ధూలే వైపు ప్రయాణిస్తోంది. బర్డోలి, వ్యారా మధ్య ప్రయాణిస్తున్నప్పుడు, బస్సు ముందు వెళ్తున్న ఒక నీటి ట్యాంకర్‌ను ఢీకొట్టింది. ఆ సమయంలో బస్సు అదుపుతప్పి డివైడర్‌ను దాటి, ఎదురుగా వస్తున్న వాహనాల లేన్‌లలోకి దూసుకెళ్లింది. ఫలితంగా అది మహారాష్ట్రలోని చాలిస్‌గావ్ నుంచి సూరత్ వైపు ప్రయాణిస్తున్న బస్సును ఢీకొట్టింది. దీంతో ఒక బస్సు రోడ్డు పక్కన ఉన్న లోతట్టు ప్రాంతంలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. అనంతరం కొద్దిసేపటికే మంటలు చెలరేగి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు" అని ఎస్పీ తెలిపారు.

## దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి



**కోల్ కత్తా :** పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కోల్‌కతాలో తాను చేపట్టబోయే ధర్నాను అడ్డుకోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి అంటూ పోలీసులకు బహిరంగంగా సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల తదనంతర హింసకు వ్యతిరేకంగా, అలాగే తన మేనల్లుడు, టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడిని నిరసిస్తూ మమతా బెనర్జీ ఒక భారీ నిరసన ప్రదర్శనకు పిలుపునిచ్చారు. అయితే ఈ ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో దీదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "పోలీసులు అనుమతి ఇవ్వకపోయినా మేము కచ్చితంగా ధర్నా నిర్వహించి తీరుతాం. మీ చేతనైతే నన్ను అరెస్ట్ చేసుకోండి" అని సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో మమతా బెనర్జీ స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితులు మరింత దిగజారాయని, ప్రజలు తీవ్ర భయాందోళనల మధ్య బతుకుతున్నారని ఆమె ఆరోపించారు. పోలీసులు కావాలనే తమ టీఎంసీ పార్టీని బలహీనపరిచేందుకు, దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవలి ఎన్నికల తర్వాత తమ పార్టీకి చెందిన దాదాపు 12 మంది కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది మందిని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆమె ఈ సందర్భంగా వెల్లడించారు. కొంతమంది నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడినా.. అది టీఎంసీని మరింత బలంగా పునర్నిర్మించడానికే ఉపయోగ పడుతుందని వ్యాఖ్యానించారు. కోల్‌కతాలో శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తే.. ఈ పోరాటాన్ని దేశ రాజధాని ఢిల్లీకి సైతం తీసుకెళ్లడానికి తాను సిద్ధంగా ఉన్నానని మమతా బెనర్జీ హెచ్చరించారు.

# తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదు

ఆంధ్రలో తనను తిరగనివ్వం అంటే వారాహికి అనుమతి ఇచ్చింది తెలంగాణ ప్రజలేనని జనసేన అధ్యక్షుడు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తనకు ఎన్నోసార్లు తెలంగాణ ప్రజలు అండగా నిలిచారని కొనియాడారు. తెలంగాణలో పార్టీ బలోపేతం చేయాలని తమ నాయకులు చాలాసార్లు అడిగారని గుర్తు చేశారు. ఆంధ్రలోనే అధికారం కోరుకోని వాడిని, తెలంగాణలో అధికారం ఎందుకు కోరుతానని ప్రశ్నించారు. తనకు అధికారంపై ప్రేమ కాదని, మార్పుపై ప్రేమ అని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**బెదిరింపులకు లొంగిపోయేవాడిని కాదు**

తెలంగాణ ప్రజలకు ఆంధ్రపై విద్వేషం లేదని పవన్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు ద్వేషం పెంచుకుంటే ఒక్క ఏపీ వ్యక్తి కూడా ఇక్కడ ఉండేవారు కాదని, హైదరాబాద్‌లో ఎలా అడుగుపెడతావని, ఇక్కడ మీకేం పని అని అడుగుతున్నారని తెలిపారు. తనను అడిగేందుకు మీరు ఎవరు? ప్రశ్నించారు. బెదిరించే వాళ్ల అయ్య జాగీరా తెలంగాణ అని నిలదీశారు. బెదిరింపులకు లొంగిపోయేవాడిని కాదని పేర్కొన్నారు. తనకు తెలంగాణలో కంటే ఆంధ్రలోనే బెదిరింపులు ఎక్కువని గుర్తు చేశారు. తెలంగాణ అద్భుతంగా ఉండాలని కోరుకునే వాడినని, తన ఇంటి అడ్రస్ అందరికీ తెలియాలనే ప్రెస్‌మీట్ ఇక్కడ పెట్టానని పేర్కొన్నారు. మీ ఇష్టానికి మాట్లాడితే తాను భయపడాలా అని నిలదీశారు.

**ప్రతి సమస్యకు ఆంధ్రవారే కారణమా?**

తాను ఇప్పటివరకు ఒక్క తెలంగాణ నాయకుడిని కూడా ఒక్క మాట అనలేదని, తనకు రెచ్చగొట్టడం ఇష్టం లేదని, ఎన్నోసార్లు తగ్గి ఉన్నానని గుర్తు చేశారు. ఒక విశ్లేషకుడి వ్యాఖ్యల వల్ల గొడవ మొదలైందని అన్నారు. ఆ విశ్లేషకుడిపై కేసులు పెట్టిన విషయం మొదట్లో తనకు తెలియదని గుర్తు చేశారు. తనకు తెలిశాక కేసులు వద్దు వదిలేయమని చెప్పానని, ఆ తర్వాత ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెట్టి తనని తిట్టారని తెలిపారు. తెలంగాణలో ప్రతి సమస్యకు ఆంధ్రవారే కారణమా అని నిలదీశారు.

**ఉరితీసినా తప్పులేదు**

ప్రత్యేక తెలంగాణ కోరుకున్న మర్రి చెన్నారెడ్డి వల్లే సినీ ఇండస్ట్రీ చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చిందని , తెలుగు ప్రజలు 50 ఏళ్లు కలిసి ఉన్న రాజధాని హైదరాబాద్ అని పవన్ గుర్తు చేశారు. తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదని అన్నారు. పాలకులు వేరు, ప్రజలు వేరు, పాలకులను తిట్టండి.. ప్రజలను కాదని అన్నారు.

**ఆ భూమి మీరే తీసుకోండి**

దేశంలో ఎన్నో ప్రాంతాల్లో తెలుగు వారు ఉన్నారని పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. అక్కడి ప్రజలు మన తెలుగు ప్రజలను పంపిస్తే మన పరిస్థితి ఏంటి? ప్రశ్నించారు. తాను చెరువును ఆక్రమించుకున్నాననే ఆరోపణలు వస్తున్నాయని, సీఎంకు చెబుతున్నా తాను కబ్జా చేసినట్లు తేలితే మీరే తీసుకోండని సూచించారు. ఇలాంటి విశ్లేషకుల వల్లే కమ్యూనిజం చచ్చిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గద్దర్ బతికున్న రోజుల్లో మీరంతా ఎక్కడ ఉన్నారని నిలదీశారు. గద్దర్ వచ్చి తనకు బండి కొనివ్వాలంటే 2 రోజుల్లో కొనిచ్చానని అన్నారు. గద్దర్ బతికి ఉన్న రోజుల్లో ఆయనకు మీరు ఏం చేశారు? ప్రశ్నించారు. తనకు ఎంత నిబద్ధత లేకపోతే కొండగట్టుకు రూ.30 కోట్లు ఇప్పిస్తా, తనకు ఎంత నిబద్ధత లేకపోతే వరదల సమయంలో రూ.కోటి విరాళం ఇస్తానని పేర్కొన్నారు.



మొదటి కేసు తెలంగాణలోనే నమోదైంది : వైఎస్ఆర్ బతికి ఉన్నప్పుడు మీ గొంతులంతా ఏమయ్యాయని పవన్ నిలదీశారు. తనపై మొదటి కేసు తెలంగాణలోనే నమోదైందని గుర్తు చేశారు. మీరు మమ్మల్ని భయపెట్టాలని చూస్తే భయపడే వాళ్లం కాదని స్పష్టం చేశారు. నువ్వు తెలంగాణలో ఎలా తిరుగుతావని కొందరు కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని, వైఎస్ బతికి ఉన్నప్పుడు ఇదే కాంగ్రెస్ నేతలు ఊడిగం చేశారని, తెలంగాణకు వ్యతిరేకమని వైఎస్ బహిరంగంగా చెప్పినా ఆయనకే ఊడిగం చేశారని అన్నారు.

కాంట్రాక్టర్లు రెండు ప్రాంతాల్లో బాగానే ఉన్నారు : కేసీఆర్ ఏపీలో బీఆర్ఎస్ శాఖ పెట్టినప్పుడు స్వాగతించామని, జనసేన మాజీ నాయకులను బీఆర్ఎస్‌లోకి తీసుకున్నా స్వాగతించానని గుర్తు చేశారు. కేవలం 2 వేల మందితో సభ పెట్టుకుంటామంటే అనుమతి ఇవ్వరా?, విశ్లేషకులు ఇష్టానుసారం మాట్లాడినా తమ అభిప్రాయం చెప్పకూడదా? అని ప్రశ్నించారు. ఆంధ్రలో తెలంగాణ కాంట్రాక్టర్లు బాగానే ఉన్నారని, తెలంగాణలో ఆంధ్ర కాంట్రాక్టర్లు కూడా బాగానే ఉన్నారని పేర్కొన్నారు.

"వైఎస్ఆర్ బతికి ఉన్నప్పుడు మీ గొంతులంతా ఏమయ్యాయి. నాపై మొదటి కేసు తెలంగాణలోనే నమోదైంది. మీరు మమ్మల్ని భయపెట్టాలని చూస్తే భయపడే వాళ్లం కాదు. నువ్వు తెలంగాణలో ఎలా తిరుగుతావని కొందరు కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారు. వైఎస్ బతికి ఉన్నప్పుడు ఇదే కాంగ్రెస్ నేతలు ఊడిగం చేశారు. తెలంగాణకు వ్యతిరేకమని వైఎస్ బహిరంగంగా చెప్పినా ఆయనకే ఊడిగం చేశారు"

తెలంగాణలో జనసేన ఉంటుంది – మేం పోటీచేసి తీరుతాం
తెలంగాణలో జనసేన ఉంటుందని, తాము పోటీచేసి తీరుతామని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రకటించారు. 2029 ఎన్నికల్లో జనసేన తప్పకుండా పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో బీజేపీ తనతో కలిసి వస్తుందో లేదో తెలియదని తెలిపారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో జనసేన తప్పకుండా పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. పునర్నిర్మాణ సభ పేరు మా నేతలు పెట్టారని, తాను పెట్టలేదని తెలిపారు. హైదరాబాద్?లోని ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**విభజించిన తీరు తప్పని చెప్పా**

తాను తెలంగాణకు వ్యతిరేకిని కాదని విభజించిన తీరుకు మాత్రమే వ్యతిరేకమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేనను తెలంగాణ నడిబొడ్డున ఏర్పాటు చేశామని గుర్తు చేసుకున్నారు. తెలంగాణపై తమది కొత్తగా వచ్చిన ప్రేమ కాదని, ప్రత్యేక రాష్ట్రం కావాలన్న వాదన కంటే ముందే తాము తెలంగాణ గురించి మాట్లాడామని పేర్కొన్నారు. తెలంగాణ నలుమూలలా తిరిగిన వ్యక్తిని అని పవన్‌కల్యాణ్ తెలిపారు. ఇప్పుడు తనను విమర్శించే వాళ్లు ఆదిలాబాద్ అడవుల్లో ఎప్పుడూ తిరగలేదని, తాను తిరిగానని అన్నారు. సామాజిక తెలంగాణ రావాలని చెప్పి మరీ వచ్చానని, పార్లమెంటు తలుపులు మూసి విభజించిన తీరు తప్పని చెప్పానని పేర్కొన్నారు. "ఇప్పటి వరకు నిర్ణయించుకోలేదు. మీరు అంటున్నారు గనక చెబుతున్నా. తెలంగాణలో జనసేన ఉంటుంది. మేం ఇక్కడ పోటీ చేస్తాం. అవసరమైతే తెలంగాణలో నేనే తిరుగుతాను. మేమే తిరుగుతాం. ప్రతి సమస్య మీద మాట్లాడతాం. ప్రతి అన్యాయాన్ని ఎదుర్కొంటాం. నా తెలంగాణ భారతదేశంలో అంతర్భాగం. మీరు బెదిరిస్తే భయపడం. తెలంగాణను వ్యతిరేకించిన వారే పదవుల్లో కూర్చొన్నారు. వ్యతిరేకించినవారే ఎమ్మెల్యేలు అయ్యారు"

**ఉగ్రవాదం కంటే ప్రాంతీయవాదం హానికరం**

రాహుల్, ప్రియాంక దక్షిణాదిలో ఎక్కడైనా పోటీ చేయవచ్చా? పవన్ ప్రశ్నించారు. ఇందిరాగాంధీ మెదక్‌లో పోటీ చేశారని గుర్తు చేశారు. ప్రాంతీయ వాదమే, కాంగ్రెస్ వాదమా?, కాంగ్రెస్ పార్టీకి ఒక పద్ధతి అంటూ ఉందా?, జాతీయ పార్టీ ప్రాంతీయ వాదం మాట్లాడవచ్చా?, ఇతర రాష్ట్రాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు తీసుకుని వెళ్లాలా? అంటూ పలు ప్రశ్నలు సంధించారు. పాశం యాదగిరి వంటి వారు కూడా తనను తిడితే బాధేసిందని అవేదన వ్యక్తం చేశారు. ఇదే ఇంట్లో పాశం యాదగిరితో గతంలో చాలాసార్లు చర్చించానని గుర్తు చేశారు. మీరు భయపెట్టే కొద్దీ మా గుండె మరింత గట్టిపడుతుందని అన్నారు. తెలంగాణ నేల నేర్పించిన విలువలనే పార్టీ సిద్ధాంతాలుగా పెట్టుకున్నానని తెలిపారు. ప్రాంతీయత పేరుతో జాతీయవాదాన్ని బలహీనపరిస్తే జనసేన అంగీకరించదని స్పష్టం చేశారు. ప్రాంతీయవాదం తీసుకువస్తే దేశ సుస్థిరత దెబ్బతింటుందని అన్నారు. ఉగ్రవాదం కంటే ప్రాంతీయవాదం హానికరమని వెల్లడించారు. ఇది భారతదేశం అనుకున్నారా? పాకిస్థాన్, పాలస్తీనా అనుకున్నారా? అని ప్రశ్నించారు.

**మళ్లీ గడీల పాలన తీసుకువస్తారా?**

సీపీఎం, ఎంఐఎం తెలంగాణను వ్యతిరేకించాయని, తెలంగాణ ఏర్పాటును సీపీఎం, ఎంఐఎం వ్యతిరేకించాయని పవన్ తెలిపారు. సీపీఎం, ఎంఐఎంను మీరెందుకు ప్రశ్నించరని, జనసేనను మాత్రం ఎందుకు ప్రశ్నిస్తున్నారని నిలదీశారు. తాను ప్రెస్‌మీట్ పెడితే శాంతిభద్రతల సమస్య అవుతుందా?, మళ్లీ గడీల పాలన తీసుకువస్తారా? అంటూ పవన్ ప్రశ్నించారు. చనిపోయేందుకు సిద్ధపడే పార్టీ పెట్టానని, వైఎస్ బతికి ఉన్నప్పుడు లేవని గొంతులు ఇప్పుడు లేస్తున్నాయని వెల్లడించారు.

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

-మొదటిపేజీ తరువాయి

చేసుకోవచ్చని తెలిపింది. ఈ 222 మల్టీ జోన్ పోస్టులకు అక్టోబరులో పరీక్ష ఉండే అవకాశం ఉందని వివరించింది.
రోడ్లు భవనాల శాఖలోనే ఎలక్ట్రికల్ విభాగంలో 49 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టులకు రెండో నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రాష్ట్రస్థాయి కేడర్‌లోని ఈ 49 పోస్టులకు ఈనెల 8 నుంచి వచ్చే నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది.

**అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులు**

కాలుష్య నియంత్రణ మండలిలో 19 అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులకు మూడో నోటిఫికేషన్ వెలువడింది. రాష్ట్రస్థాయి కేడర్‌కు చెందిన ఈ 19 పోస్టులకు ఈనెల 10వ తేదీ నుంచి వచ్చేనెల 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించింది. వీటి పరీక్షలు అక్టోబరులో జరిగే అవకాశముందని తెలిపింది. 2026 జులై 1 నాటికి 18 నుంచి 44 ఏళ్ల వయసువారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని టీజీపీఎస్సీ నోటిఫికేషన్లలో పేర్కొంది.

**ఈ నెలలో 5 నుంచి 6 నోటిఫికేషన్లు**

ఇప్పటికే వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు 3800 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని సోమవారం టీజీపీఎస్సీ ఛైర్మన్? బుర్రా వెంకటేశం తెలిపారు. టీజీపీఎస్సీలో ప్రస్తుతం 28 రకాల పోస్టులకు ఒక్కో ఖాళీ ఉందని అన్నారు. ఇంకో 25 రకాల పోస్టుల్లో 5 కంటే తక్కువ ఖాళీలున్నాయని వివరించారు. ఈ నెలలో 5 నుంచి 6 నోటిఫికేషన్లు విడుదలచేసే యోచనలో ఉన్నట్లు బుర్రా వెంకటేశం వెల్లడించారు.

**పరీక్ష ముగిసిన వెంటనే మార్కులు తెలిసేలా**

పరీక్షల నిర్వహణలో లీకేజీలకు తావులేకుండా చూస్తామని టీజీపీఎస్సీ ఛైర్మన్ పేర్కొన్నారు. పరీక్షను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.? భవిష్యత్?లో పరీక్షలను ఓఎంఆర్? విధానంలో కాకుండా, కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఆ విధానంలో పరీక్షలు నిర్వహిస్తే ముగిసిన వెంటనే అభ్యర్థులకి మార్కులు తెలిసే అవకాశం ఉంటుందని వివరించారు.



**సింగిల్ ఫేజ్ పరీక్షలు నిర్వహించేలా కార్యాచరణ**

గతంలో పీఎస్సీ పరీక్ష రాస్తే 1 నుంచి 3 సంవత్సరాల సమయం పట్టిన సందర్భాలూ ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ సమస్యలను విశ్లేషించి సింగిల్? ఫేజ్? పరీక్షలు నిర్వహించేలా ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల పరీక్ష ప్రక్రియ పూర్తయ్యే సరికి 3 నుంచి 6 నెలల సమయం మాత్రమే అవుతుందన్నారు. దీనిని మెరుగ్గా అమలు పరిచేందుకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ( సీబీటీ ) ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించారు.

**ప్రతిభా భారతి కార్యక్రమం**

యూపీఎస్సీకి అభ్యర్థులకు చెందిన ప్రతిభాసేతు తరహాలో రాష్ట్రంలో ప్రతిభా భారతి కార్యక్రమం నిర్వహించాలని భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. టీజీపీఎస్సీపై అసత్యాలు ప్రచారం చేస్తున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొలువుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరికీ ఉద్యోగాలు ఇవ్వడం వీలుకాదని బుర్రా వెంకటేశం తెలిపారు. తమది చాలా క్లిష్టమైన ఉద్యోగమని, అందరినీ మెప్పించడం సాధ్యం కాదన్నారు.

## సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం



-మొదటిపేజీ తరువాయి

వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

**రైతులను రుణవిముక్తి చేశాం**

ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల పంటలు చివరి గింజ వరకు కొనేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు రూ.11,300 కోట్లు జమ చేశామని తెలిపారు.

**తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి**

సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని సీఎం ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

**సున్నా వడ్డీ రుణాలు**

మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు రేవంత్? రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకున్నారన్న ముఖ్యమంత్రి, 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు.

**ఉద్యోగాల నోటిఫికేషన్లు**

న్యాయపరమైన సమస్యలు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేశామని సీఎం రేవంత్ ?రెడ్డి తెలిపారు. అత్యంత పారదర్శకంగా 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా మరిన్ని నోటిఫికేషన్లు వస్తాయన్నారు. ఇందులో ఇంజినీరింగ్, పీసీబీ, అటవీ శాఖ, టౌన్ ప్లానింగ్, విద్యాశాఖలో ఉద్యోగాల నోటిఫికేషన్లు రానున్నట్లు వివరించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. పేదలకు సొంతిళ్లు సాకారం అనేది మాటల్లో చెప్పలేనిదని సీఎం అన్నారు. అద్దె ఇళ్ల బాధల నుంచి పేదలను విముక్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించామని వివరించారు. పేదల ఇళ్ల కోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనూ 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. ఈసారి క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. పేదలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్‌కార్డులను ఇచ్చామని వెల్లడించారు. "రెండున్నరేళ్లలో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించాం. రాష్ట్రంలో రైతుల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నాం. గత ప్రభుత్వం లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది. మరమ్మతులు చేయించే భారం ప్రభుత్వంపై పడింది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టాం. రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేశాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యా వ్యవస్థ మరి బలోపేతం కానుంది. పేదలను అద్దె బాధలనుంచి విముక్తి చేయాలని నిర్ణయం తీసుకున్నాం" – రేవంత్?రెడ్డి, ముఖ్యమంత్రి

## మహిళా శక్తి సూపర్ బజార్లు

-మొదటిపేజీ తరువాయి

డీమార్ట్ తరహాలోనే రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సూపర్ బజార్లను ఏర్పాటు చేయనుంది. అలాగే లాజిస్టిక్స్ హాబ్, ఆధునిక రైస్ మిల్లలను ఏర్పాటు చేయించేందుకు సిద్ధమవుతోంది. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మహిళా శక్తి సూపర్ బజార్ల పేరుతో సూపర్ మార్కెట్లను ఏర్పాటు చేయించనున్నారు. అన్ని జిల్లాల్లో ఒకేసారి కాకుండా విడతల వారీగా వీటిని ఏర్పాటు చేయనున్నారని తెలుస్తోంది. తొలి విడతలో ఉమ్మడి జిల్లా కేంద్రాలైన హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, సంగారెడ్డిలలో ఒక్కొక్కటి చొప్పున నెలకొల్పనున్నారు. డీమార్ట్ తరహాలోనే ఈ సూపర్ బజార్లలో అన్నీ నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంటాయి. అలాగే ఇంట్లోకి అవసరమయ్యే పరికరాలు, వివిధ వస్తువులను తక్కువ ధరకే అందుబాటులో ఉంచనున్నారు. ఖమ్మం జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేయనున్నారు. ఆ తర్వాత మిగతా జిల్లాల్లో ఏర్పాటు చేయనున్నారు. సమర్థవంతంగా పనిచేస్తున్న మహిళా సంఘాలను ఈ ప్రాజెక్టు కోసం ఎంపిక చేయనున్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయి అధికారులకు సెర్ప్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. వీటి ఏర్పాటు కోసం ప్రభుత్వం స్థలాలు కేటాయించనుంది. జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వీటిని నెలకొల్పనున్నారు. మహిళల కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక కొత్త కార్యక్రమాలు చేపడుతోంది. వ్యాపారం మొదలుపెట్టాలనుకునే మహిళలకు వడ్డీ లేని రుణాలు కూడా అందిస్తోంది.

## ఏఐతో నటి పరువు తీసే యత్నం..

**29 సోషల్ మీడియా ఖాతాలపై ఎఫ్ఐఆర్ నమోదు**


**హైదరాబాద్ :** 'కాంతార చాప్టర్–2' చిత్రంతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నటి రుక్మిణి వసంత్ నకిలీ వీడియోల వ్యవహారంలో బెంగళూరు సైబర్ క్రైమ్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఆమె ఫేక్ బికినీ వీడియోలు, ఫొటోలను సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్న 29 ఖాతాలపై నేడు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు నటి రుక్మిణి వసంత్ ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డీప్‌ఫేక్ టెక్నాలజీని ఉపయోగించి వేరొకరి శరీరానికి తన ముఖాన్ని అతికించి, ఫేక్ విజువల్స్ సృష్టించారని రుక్మిణి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ చర్య తనను తీవ్ర ఇబ్బందికి గురిచేసిందని, ఉద్దేశపూర్వకంగా తన క్యారెక్టర్, ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకే ఇలా చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారునటి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు, 9 ఇన్‌స్టాగ్రామ్, 14 'ఎక్స్', 6 ఫేస్‌బుక్ పేజీలతో సహా మొత్తం 29 ఖాతాలను గుర్తించి కేసు నమోదు చేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) చట్టంలోని సెక్షన్లు 66సి, 66డితో పాటు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద విచారణ ప్రారంభించారు. ఈ ఘటనపై గతంలోనే రుక్మిణి స్పందించారు. ఆన్లైన్‌లో సర్క్యులేట్ అవుతున్న చిత్రాలు పూర్తిగా ఫేక్ అని, వాటిని ఏఐ టెక్నాలజీతో సృష్టించారని తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో స్పష్టం చేశారు. "ఇలాంటి కంటెంట్‌ను సృష్టించడం, వ్యాప్తి చేయడం బాధ్యతారాహిత్యం. ఇది వ్యక్తిగత గోప్యతకు తీవ్ర భంగం కలిగించడమే" అని ఆమె పేర్కొన్నారు. టెక్నాలజీని మంచి పనులకు వాడాలని, ఇలాంటి హానికరమైన కార్యకలాపాలకు కాదని ఆమె హితవు పలికారు. ఇలాంటి కంటెంట్‌ను ఎవరూ షేర్ చేయవద్దని కూడా విజ్ఞప్తి చేశారు.
రుక్మిణి వసంత్.. 2007లో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరాడి ప్రాణత్యాగం చేసిన అశోక చక్ర గ్రహీత, దివంగత కల్నల్ వసంత్ వేణుగోపాల్ కుమార్తె. ఆయన స్ఫూర్తిగానే 'యూరి' అనే బాలీవుడ్ చిత్రం కూడా వచ్చింది. రుక్మిణి తల్లి సుభాషిణి వసంత్ ప్రముఖ భరతనాట్య కళాకారిణి.

## సంపాదకీయం

# భారీగా తగ్గిన బంగారం కొనుగోళ్లు

ప్రధాని నరేంద్ర మోదీ కొద్ది రోజుల కిందట విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసేందుకు కీలక సూచనలు చేసిన సంగతి తెలిసిందే. ఇందులోనే బంగారం కొనుగోళ్లకు సంబంధించింది ఒకటి ఉంది. భారతీయులు బంగారం కొనుగోళ్లను ఏడాది పాటు నిలిపివేయాలని..పెళ్లిళ్లు, శుభకార్యాలు ఉన్నా కొనబోమని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. అయితే ఈ క్రమంలోనే పసిడి కొనుగోలుదారులు ట్రెండ్ మార్చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఒక్క నిర్ణయం దేశంలో పసిడి అమ్మకాలను భారీగా తగ్గించేసింది. దిగుమతి సుంకాన్ని భారీగా పెంచడంతో విక్రయాలు పడిపోయాయి. ఇరాన్ ఉద్రిక్తతలతో పెరిగిన ఇంధన, ఆహార ధరలు తోడవడంతో జనం అసలు షాపుల వైపు వెళ్లడమే మానేశారు. కేవలం రెండు వారాల వ్యవధిలోనే దేశవ్యాప్తంగా పసిడి డిమాండ్ ఊహించని విధంగా 70 శాతం మేర పడిపోయింది.బంగారం దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని కేంద్ర ప్రభుత్వం 6 శాతం నుంచి ఏకంగా 15 శాతానికి పెంచింది. దీనికి జీఎస్టీ కూడా చేరడంతో పసిడిపై పడే మొత్తం పన్ను భారం 9.18 శాతం నుంచి 18.45 శాతానికి చేరింది. రూపాయి విలువ పతనం కావడం, క్రూడాయిల్ ధరలు పెరగడంతో విదేశీ మారక నిల్వలను కాపాడుకోవడానికి ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.పన్నుల పెంపు దెబ్బకు దేశవ్యాప్తంగా పసిడి కొనుగోళు భారీగా పడిపోయాయని 'ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్' వెల్లడించింది. గతేడాది మే నెల చివరి రెండు వారాల్లో 25 టన్నులుగా ఉన్న బంగారం డిమాండ్ ఈసారి కేవలం 7.5 టన్నులకే పరిమితమైంది. దేశీయ బంగారం వ్యాపారంలో 65 శాతం వాటా ఉన్న అసంఘటిత రంగం ఈ నిర్ణయంతో తీవ్రంగా ప్రభావితమైంది.ఈ ఏడాది బంగారానికి దూరంగా ఉండాలంటూ ప్రధానమంత్రి మోదీ దేశ ప్రజలకు చేసిన విజ్ఞప్తి కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీనితో పాటు పెట్రోల్, డీజిల్, నిత్యావసరాల ధరలు పెరగడంతో మధ్యతరగతి కుటుంబాలు పసిడి కొనుగోళ్లను వాయిదా వేసుకుంటున్నాయి. ప్రస్తుతం ముంబై స్పాట్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర ఏకంగా రూ.1.57 లక్షలు పలుకుతుండటం గమనార్హం.బంగారం ధరలు ఆకాశాన్ని తాకడంతో కొనుగోలుదారులు తమ బడ్జెట్‌కు తగ్గట్టుగా తక్కువ క్యారెట్ ఉన్న లైట్‌వెయిట్ నగల వైపు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు మార్కెట్‌లో ధరలు ఎక్కువగా ఉండటాన్ని ఆసరాగా చేసుకొని చేతిలో డబ్బుల కోసం తమ పాత నగలను అమ్మి క్యాష్ చేసుకునేందుకు జనం జువెలరీ షాపుల వద్ద క్యూ కడుతున్నారు.భారతీయులకు బంగారం అంటే విపరీతమైన ఇష్టం ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఎక్కువగా మహిళలు.. పండగలు, పెళ్లిళ్లు సహా ఇతర శుభకార్యాల వేళ బంగారు ఆభరణాల్ని ఎక్కువగా కొనుగోలు చేసి ధరించాలని చూస్తుంటారు. అయితే.. గత కొంత కాలంగా దీనికి డిమాండ్ తగ్గింది. బంగారం ధరలు ఈ కాలంలో విపరీతంగా పెరగడమే ఇందుకు కారణం. గతేడాది గోల్డ్ రేట్లు ఏకంగా 70 శాతానికిపైగా పెరిగాయి. ఇదే సమయంలో ఈ ఏడాది కూడా ఆరంభంలో పెరిగినా.. తర్వాత అమెరికా-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో స్వల్పంగా తగ్గాయి. అయినప్పటికీ మరీ ఎక్కువేం తగ్గలేదు. దీంతో ఇప్పటికీ గరిష్ఠ స్థాయిల్లోనే కొనసాగుతున్నాయి.ఇక భారత ప్రధాని నరేంద్ర మోదీ కొద్ది రోజుల కిందట బంగారం కొనుగోళ్లకు సంబంధించి ఒక కీలక ప్రకటన చేశారు. విదేశీ మారక ద్రవ్యం తరిగిపోతుందని.. దీనిని ఆదా చేసేందుకు బంగారం కొనుగోళ్లను ఏడాది పాటు నిలిపివేయాలని.. పండగలు, ఇతర శుభకార్యాలు ఉన్నా కూడా పసిడి కొనుగోళ్లను వాయిదా వేయాలని సూచించారు. భారతీయులు.. బంగారానికి సంబంధించి ఎక్కువగా దిగుమతులపైనే ఆధారపడుతుంది కాబట్టి.. దిగుమతి బిల్లు పెరిగి విదేశీ మారక ద్రవ్యం తరిగిపోతుందని అన్నారు.అయితే మరి ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు తర్వాత భారతీయులు.. బంగారం కొనుగోళ్లను తగ్గించారా అంటే.. అలా జరగకున్నా ట్రెండ్ మార్చేశారని తెలుస్తోంది. పసిడి కొనుగోళ్లకు సంబంధించి.. వినియోగదారుల ధోరణిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని తెలుస్తోంది. గతంలో కొత్త ఆభరణాల్ని కొనుగోలు చేసేందుకు పూర్తి మొత్తం డబ్బులు చెల్లించేవారు.. కానీ ఇప్పుడు మాత్రం తమ దగ్గర ఉన్నటువంటి పాత బంగారు ఆభరణాల్ని ఇచ్చి వాటి విలువకు కొంత అదనపు మొత్తం జోడించి.. కొత్త డిజైన్లు ఎంపిక చేసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది.వాస్తవంగా చెప్పాలంటే.. పాత బంగారం ఇచ్చి కొత్త బంగారం తీసుకోవడం అనేది కొత్త విషయం ఏమీ కాకపోయినా.. గతంలో దీనిపై ఎక్కువగా ఆసక్తి చూపించేవారు కాదు. అప్పట్లో బంగారం స్వచ్ఛతను సరిగా అంచనా వేస్తారా? వేయరా? వేరే దుకాణాల్లో కొనుగోలు చేసిన ఆభరణాలకు సరైన ధర ఇస్తారా లేదా? అదనంగా ఛార్జీలు ఏమైనా విధిస్తారా.. ఇలాంటి సందేహాలతో చాలా మంది దీనికి దూరంగా ఉండేవారు. అయితే ఇప్పుడు హాల్ మార్కింగ్ వ్యవస్థ పకడ్బందీగా అమలు చేస్తుండటం, ఆధునిక టెస్టింగ్ పద్ధతులు అందుబాటులోకి రావడంతో చాలా మందిలో ఒకప్పటి భయాలు తగ్గుతున్నాయి.నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ప్రస్తుతం బంగారం ధరలు అధిక స్థాయిల్లో ఉన్న నేపథ్యంలో పాత బంగారు ఆభరణాల్ని మార్పిడి చేసుకోవడం అనేది ఆర్థికంగా ప్రయోజనకర నిర్ణయం అని చెబుతున్నారు.ఇది వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా.. దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది.భారత్ ఏటా భారీ మొత్తంలో బంగారం దిగుమతి చేసుకుంటుంది కాబట్టి.. పాత ఆభరణాల్ని రీసైక్లింగ్ చేయడం.. మార్పిడి చేసుకోవడం పెరిగితే అప్పుడు కొత్త బంగారం దిగుమతుల అవసరం కూడా కొంత మేర తగ్గుతుంది. దీంతో విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి కూడా తగ్గుతుంది.

# పాడి పరిశ్రమలో ఇంధన పొదుపు ఇలా..



ఇరాన్--అమెరికా యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియని పరిస్థితి! మన దేశంలో ప్రతి రంగమూ ఇంధన సరఫరా, వినియోగాలపైనే ఆధారపడి ఉంది. ఇంధన పొదుపు పాటించాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుతో రాజకీయ నాయకులు స్పందించడం శుభసూచకం. ఇది మనందరికీ ఆదర్శనీయం. ఉభయ తెలుగు రాష్ట్రాలలో అనేక డెయిరీ కంపెనీలు ప్రతిరోజూ రెండూ పూటలా లారీలు, ట్రాక్టర్లు, ఆటోలలో అనేక వేల గ్రామాల నుంచి తమ డెయిరీలు, పాల శీతల కేంద్రాలు, బల్క్‌మిల్క్ కూలింగ్ సెంటర్లకు పచ్చిపాలను రవాణా చేస్తున్నాయి. అలాగే శీతలపరచిన లేదా పాశ్చురైజ్డ్ పాలను మరల వినియోగ కేంద్రాలకు ట్యాంకర్లు, లారీలలో తరలిస్తున్నాయి. రైల్వేలు, రోడ్డు రవాణా సంస్థల తర్వాత అత్యధికంగా డీజిల్‌ను వినియోగించేది డెయిరీ రంగమే! కొన్ని చర్యల్ని పాటిస్తే డీజిల్ వినియోగం చాలా వరకు తగ్గుతుంది. పూర్వం ఈ డెయిరీలు తమ పాల సేకరణను ఒకటి, రెండు జిల్లాలకు పరిమితం చేసేవి. గత కొన్నేళ్లుగా అనేక ప్రైవేటు డెయిరీలు ఈ రంగంలోకి ప్రవేశించడంతో సహకార, డెయిరీ కంపెనీలు తమ వ్యాపార మనుగడ కోసం సుదూరంగా ఉన్న జిల్లాల్లోని గ్రామాల్లో కూడా పచ్చిపాలను సేకరించి తమ తమ ఉత్పత్తుల కేంద్రాలకు తరలిస్తున్నాయి. వీరి మధ్య ఏర్పడ్డ పోటీ వల్ల ఒకే గ్రామం లేదా జిల్లాలో 3--4 డెయిరీలు పాల సేకరణ చేపట్టడం వల్ల రవాణా వాహనాల సంఖ్యతో పాటు ఇంధన వినియోగం గణనీయంగా పెరిగింది. వివిధ డెయిరీలు సమన్వయంతో వారి వారి అవసరాలకు అనుగుణంగా పాల సేకరణ పరిధుల్ని నిర్ణయించుకుని, క్రమశిక్షణను పాటిస్తే వాహనాల ఇంధన వినియోగం ఆదా అవుతుంది. కొన్ని గ్రామాల కూడళ్లలో మినీ మిల్క్ చిల్లింగ్ సెంటర్లు (బల్క్ మిల్క్ కూలర్లు)ను ఏర్పాటు చేస్తే ఈ కేంద్రాలలో 3--4 పూటల్లో సేకరించిన పాలను ఒకేసారి ట్యాంకర్లలో ప్రధాన డెయిరీలకు తరలించవచ్చు. దీంతో రవాణా, ఇంధన వ్యయం చాలా వరకు తగ్గుతుంది. ఈ బల్క్ కూలింగ్ సెంటర్లకు సౌరశక్తిని వినియోగిస్తే ఖర్చు నామమాత్రంగా ఉంటుంది. జాతీయ పాడి పరిశోధనా సంస్థ నాలుగు దశాబ్దాల నాడే విశేష పరిశోధనల ద్వారా రూపొందించిన రసాయనాలతో పచ్చిపాలను నిల్వ చేస్తే, అవి సాధారణ ఉష్ణోగ్రతలోనే రెండు మూడు రోజుల వరకు నిల్వ ఉంటాయి. ఈ పాలను డెయిరీలో పాశ్చురైజ్ చేసి వినియోగదారులకు సరఫరా చేశాక వారు తమ గృహాలలో వాటిని వేడి చేస్తే... అందులో కలిపిన రసాయనాలు ఆవిరైపోతాయి. దీంతో వినియోగదారుల ఆరోగ్యానికీ, పాల ఉత్పత్తుల రంగూ రుచీ నాణ్యతకూ ఎటువంటి హానీ ఉండదు. శ్రీలంక, బంగ్లాదేశ్, కొన్ని ఆఫ్రికా దేశాలలో ఈ విధానం అమలులో ఉంది. దీనిని మన దేశంలో అమలుచేయడానికి ఆహార కల్తీ నివారణ చట్టాన్ని సవరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. పాల రవాణాకు వాడే వాహనాలను విద్యుత్ వాహనాలుగా మారిస్తే రోజూ కొన్ని లక్షల లీటర్ల డీజిల్ వినియోగం ఆదా అవుతుంది. ఈవీ వాహనాల రీచార్జింగ్ సదుపాయాలను పాల శీతల కేంద్రాలు, డెయిరీల వద్ద ఏర్పాటు చేయాలి. ఈవీ వాహనాల మార్పునకు అవసరమయ్యే పెట్టుబడిని కాంట్రాక్టర్లకు డెయిరీలు ఏర్పాటుచేసి, నెలవారీ బిల్లుల్లో మినహాయించుకోవచ్చు. డెయిరీ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది వినియోగించే వాహనాలను కూడా విద్యుత్ వాహనాలుగా మార్చాలి. ఇకపై కంపెనీలు కొనే వాహనాలన్నీ ఇవే కావాలి. ఒకే వాహనంలో నలుగురు సిబ్బంది కలిసి ప్రయాణం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. డెయిరీ భవన సముదాయాలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవాలి. వీటిలో 70--80 డిగ్రీల వరకు సూర్యశక్తి వల్ల వేడెక్కిన నీటిని బాయిలర్స్‌లోకి పంపి ఆవిరిని ఉత్పత్తి చేస్తే, బాయిలర్స్‌లో వాడే ఫర్నేస్ ఆయిల్ లేదా బొగ్గు వినియోగం సగానికి పైగా తగ్గుతుంది. ఈ విధానాన్ని 35 ఏళ్లనాడే మేఘాలతో చల్లగా ఉండే ఊటీ డెయిరీలో గుర్తించాను. అలాగే ఖాళీ పాల ప్యాకెట్లను సేకరించి రీ సైకిల్ చేయాలి. లేదా వీటికి వాడే పాలి ఎథిలిన్‌కు ప్రత్యామ్నాయంగా చౌకగా లభ్యమయ్యే సురక్షిత ప్యాకింగ్ ఫిల్మ్ కోసం అన్వేషించాలి. డెయిరీ రంగంపై ఇంధన సమస్య ప్రభావాల మీద లోతైన చర్చ అవసరం. కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు, ఇండియన్ డెయిరీ అసోసియేషన్, నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు, ఇతర డెయిరీ కంపెనీల యాజమాన్యాలు ముందుకొచ్చి జాతీయ, ప్రాంతీయ స్థాయి సదస్సులు నిర్వహించాలి. వీలయినంత త్వరగా వీటిని నిర్వహించి నిపుణుల సూచనలు తీసుకుని, వాటిని అమలుచేయాలి. ఇంధన పొదుపు మనందరి తక్షణ కర్తవ్యం.

# వలసలకు మతం ఎక్కడిది?

ప్రపంచంలోని ఎన్నో దేశాల్లో ఇప్పుడు ఒక నినాదం ఎక్కువగా వినిపిస్తోంది. ప్రధానపార్టీల్లో కొన్ని ఆ నినాదం చుట్టూనే రాజకీయాలను నడుపుతున్నాయి. ప్రజల్లో ఉద్వేగాలనూ శత్రుత్వ భావనలనూ రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన జనాకర్షక నాయకులందరూ ఆ నినాదమంత్రాన్నే జపించారు. అధికార పీఠాన్ని అందుకోటానికి తహతహలాడుతున్న నేతలూ అదే అస్త్రాన్ని ఉపయోగిస్తున్నారు. అక్రమ వలసదారులను దేశం నుంచి తరిమికొడతామన్నదే ఆ నినాదం. వ్యక్తీకరణలో ఎన్ని తేడాలైనా ఉండొచ్చు.. కానీ సారాంశంలో మాత్రం వలసదారుల లక్ష్యంగానే రాజకీయ ప్రచారం ఊపందుకుంటోంది. దీనికి ఏ ప్రజాస్వామ్యదేశమూ మినహాయింపు కాదు. అన్ని ప్రజాస్వామ్యదేశాలకూ బయట నుంచి వచ్చే వలసల సమస్య తీవ్రమవుతూ ఉంది. దీన్ని కాదనలేం. ఉద్యోగాలు, ఉపాధికోసం వచ్చే సక్రమ వలసలను బాగా తగ్గించాలనే డిమాండు ఒకవైపు ఉంటే అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపాలనే లక్ష్యం కొన్నిచోట్ల విపరీత పోకడలు పోతోంది. అమానవీయంగా తయారవుతోంది. ఇటీవల జరిగిన బెంగాల్, అసాం అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమ వలసల సమస్యే బీజేపీకీ ప్రధాన ప్రచార ఆయుధంగా మారింది. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వస్తోన్న ముస్లింలతో బెంగాల్, అసాంల్లో జనాభా ముఖచిత్రం మారిపోతోందన్న ప్రచారానికే అది పరిమితం అవ్వలేదు. దేశంలోని ఇతర ప్రాంతాల్లోకీ అక్రమ వలసదారులు చొచ్చుకుపోతున్నారనీ అనేకచోట్ల స్థానికుల ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తున్నారనీ ఆరోపించింది. ఇతర ఈశాన్య రాష్ట్రాల్లో కూడా ఈ సమస్య ఉత్పన్నమవుతోందనీ సాక్షాత్తూ కేంద్ర హోంశాఖామంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ సమస్యకు పరిష్కారం కనుక్కోటానికి మే 26న ఒక ఉన్నత స్థాయి కమిటీని (హైలెవల్ కమిటీ ఆన్ డెమొగ్రాఫిక్ చేంజ్) కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఒక సంవత్సరంలోపు నివేదికను ఇవ్వాలని ఆ కమిటీకి నిర్దేశించారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ప్రకాశ్ ప్రభాకర్ నావ్లేకర్ చైర్మన్‌గా ఏర్పాటైన ఆ కమిటీలో మరో నలుగురు సభ్యులు ఉన్నారు. అందులో భారత జనగణన కమిషనర్ కూడా ఒకరు. విచిత్రం ఏమిటంటే కమిటీ చైర్మన్‌కు జనాభాలో వచ్చే అనేక రకాల మార్పులను శాస్త్రీయంగా అధ్యయనం చేసే డెమొగ్రఫీ వ్యవహారంతో అంతకుముందు పెద్దగా పరిచయం లేదు. మధ్యప్రదేశ్‌లో విశ్రాంత జీవితాన్ని గడుపుతున్న తనను ఉన్నతస్థాయి కమిటీకి చైర్మన్‌గా ప్రకటించటం ఆశ్చర్యం కలిగించిందని ఆయన వ్యాఖ్యానించినట్లు 'ద హిందూ' పత్రిక పేర్కొంది. కమిటీలో ఉన్న మిగతా ముగ్గురు కూడా (జనగణన కమిషనర్ మినహా) జనాభా అధ్యయన శాస్త్రంలో జాతీయస్థాయిలోనూ అంత పేరు ప్రఖ్యాతులు ఉన్నవారేమీ కాదు. పొట్టచేతపట్టుకుని సరిహద్దులను దాటుకుని వచ్చి కూలీనాలీ చేసుకోవటం ఈనాటి సమస్య కాదు. స్వాతంత్ర్యానికి ముందు నుంచీ ఉంది. ఉమ్మడి బెంగాల్ రాష్ట్రం నుంచి అసాంలోకి ముస్లింల వలసలను బ్రిటిష్ పాలకులు బాగా ప్రోత్సహించారు. అంతకుముందు అసాం రాజులూ ఆ పనిని చేశారు. ఇక స్వాతంత్ర్యానంతరం తూర్పుబెంగాల్‌లో ఆర్థిక పరిస్థితులు అస్తవ్యస్తం అయినప్పుడల్లా ఉపాధికోసం భారత భూభాగంలోకి ప్రజలు వలసలు రావటం సర్వసాధారణంగా మారింది. ఆ వలసలు బంగ్లాదేశ్ యుద్ధమప్పుడు ఇంకా ఉధృతం అయ్యాయి. ఆ తర్వాతా కొనసాగాయి. వలసలూ ఇతర కారణాలతో క్రమేపీ ముస్లిం జనాభా పెరగటం అసాం మధ్యతరగతిలో తీవ్ర అభద్రతా భావాన్ని సృష్టించింది. అసాం విద్యార్థుల సంఘం నేతృత్వంలో బెంగాలీయులకు వ్యతిరేకంగా అక్కడ ఉద్యమం వచ్చింది. ఆ ఉద్యమం ఎన్నో ఆటుపోట్లకు లోనైనా చివరకు వలసప్రజల విషయంలో ఒక ఒప్పందానికి దారితీసింది. 1985 ఆగస్టు 15న కుదిరిన ఆ ఒప్పందం ప్రకారం... 1971 మార్చి 24 అర్ధరాత్రి తర్వాత దేశంలోకి ప్రవేశించిన వారందరినీ అక్రమ వలసదారులుగా ప్రకటించి ఓటర్ల జాబితా నుంచి వాళ్ల పేర్లను తొలగించాలి. ఒప్పందం కుదిరి 40 ఏళ్లు గడిచిపోయింది. ఇప్పటికీ ఆ సమస్యకు పరిష్కారం లభించలేదు. 1971 మార్చి 24 అర్ధరాత్రి నాటికి అసాంలో అర్హులైన పౌరులనూ వారి వారసులనూ గుర్తించి నేషనల్ రిజిస్ట్రేషన్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ఆర్‌సీ) నవీకరించటం 2019లోనే పూర్తయినా దాన్ని ఇంకా నోటిఫై చేయలేదు. ఎన్నో వివాదాలు, అభ్యంతరాలతో ట్రైబ్యునళ్లు, కోర్టుల్లో కేసులు నమోదయ్యాయి. అక్రమ వలసదారులందరూ ముస్లింలేనని విపరీతంగా ప్రచారం జరిగినా ఎన్ఆర్‌సీ కసరత్తులో అది నిజం కాదని తేలింది. ఎన్ఆర్‌సీలో చోటుదక్కని ప్రజల సంఖ్య 19.06 లక్షలని నిర్ధారించారు. దాని ప్రకారం అక్రమ వలసదారులు అసాంలో అంతమంది మాత్రమే ఉన్నట్లు లెక్క. మిగతా 3.11 కోట్ల మంది అసాం స్థానికులే. 1,600 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి చేసిన కసరత్తులో తేలిన నిజం అదే. అక్రమ వలసదారుల్లో ఏ మతం వారు ఎంతమంది ఉన్నారో ఎన్ఆర్‌సీ తుదిజాబితాలో అధికారికంగా పేర్కొనలేదు. అనధికారిక అంచనాల ప్రకారం హిందువులే ఆ జాబితాలో ఎక్కువగా ఉన్నారు. బంగ్లాదేశ్ నుంచి హిందువులు వలసలు రావటం ఎప్పుడూ ఉంది. అన్ని పత్రాలూ పుచ్చుకుని వలసలు వచ్చే పరిస్థితి భారత ఉపఖండంలోనే కాదు, ప్రపంచంలోనే ఎక్కడా లేదు. అక్రమ వలసదారుల్లో హిందువులు ఎక్కువగా ఉండటానికి ప్రధానకారణం బంగ్లాదేశ్‌లో వారి సంఖ్య గతంలోనూ ఇప్పటికీ అధికంగానే ఉంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, 1.3 కోట్ల మంది హిందువులు బంగ్లాదేశ్‌లో ఉన్నారు. బంగ్లాదేశ్ జనాభాలో హిందువుల శాతంలో తగ్గుదల ఉన్నా సంఖ్యాపరంగా చూస్తే పెరుగుదలే కనిపిస్తుంది. 1951లో 92 లక్షల హిందూ జనాభా ఉంటే, ఇప్పుడది 1.3 కోట్లు అయింది. అసాం ఒప్పందం ప్రకారం అక్రమ వలసదారులను మతపరంగా విభజించి చూడటానికి వీల్లేదు. 1971 మార్చి 24 అర్ధరాత్రి తర్వాత దేశంలో కాలుపెట్టిన వాళ్లందరినీ అక్రమ వలసదారులుగానే భావించాలి. హిందువులకూ ముస్లింలకూ ఇదే సూత్రాన్ని వర్తింపచేయాలి. ఎన్ఆర్‌సీ ప్రకారం అక్రమ వలసదారుల్లో హిందువులు అధికంగా ఉన్నట్లు స్పష్టంగా తేలటంతో కేంద్ర ప్రభుత్వం అసాం ఒప్పందానికి విరుద్ధంగా అడుగులు వేసింది. ముస్లింలను పక్కనబెట్టి హిందువులకూ మరో అయిదు మతవర్గాల వారికి మాత్రమే పౌరసత్వం కల్పించటానికి పౌరసత్వ చట్టానికి సవరణను తీసుకువచ్చింది. ముస్లింలు తరలిపోటానికి చాలా దేశాలు ఉన్నాయనీ హిందువులకు అట్లాంటి అవకాశం లేదనీ వారికి ఉన్నదల్లా ఒక్క భారతేనన్న విచిత్ర వాదనతో చట్ట సవరణను సమర్థించుకుంది. ఒక్క ఇజ్రాయెల్ తప్ప ఏ దేశమూ మతం ఆధారంగా ఇతర దేశాల వారికి పౌరసత్వాన్ని కట్టబెట్టటానికి ఎప్పుడూ పూనుకోలేదు. ఇక భారత రాజ్యాంగ చరిత్రలో గతంలో ఎప్పుడూ మతపరమైన భేదభావాన్ని చూపిస్తూ చట్టానికి సవరణను తీసుకురావటమూ జరగలేదు. పౌరసత్వ చట్ట సవరణతో మరో కీలక మార్పునకూ కేంద్రం శ్రీకారం చుట్టింది. అసాం ఒప్పందం ప్రకారం 1971 మార్చి 24 తర్వాత వలసలు వచ్చిన వారికి పౌరసత్వం ఇవ్వకూడదు. పౌరసత్వ చట్టానికి తీసుకువచ్చిన సవరణ ప్రకారం, 2014 డిసెంబర్ 31 నాటికి దేశంలో అడుగుపెట్టిన హిందువులకూ ముస్లింయేతర ఇతర వర్గాలకూ దాన్ని ఇవ్వొచ్చు. అక్రమంగా వలస వచ్చిన హిందువులందరికీ పౌరసత్వం కల్పించి ముస్లింలందరినీ బంగ్లాదేశ్ పంపించటం సాధ్యం అవుతుందా? అన్నదానికి ప్రభుత్వం దగ్గర జవాబులేదు. అసాం తరహాలోనే పశ్చిమబెంగాల్‌లో కూడా ఎన్ఆర్‌సీ కసరత్తుని ఆరంభించి పూర్తిచేస్తే అక్కడా పరిస్థితిలో మార్పు కనపడకపోవచ్చు. సరైన పత్రాల్లేని హిందువులు బెంగాల్‌లో కూడా పెద్దసంఖ్యలోనే తేలే అవకాశం ఉంది. గట్టిగా ప్రయత్నిస్తే వేలల్లో అక్రమ వలసదారులను బయటికి పంపొచ్చు. లక్షల మందిని అట్లా పంపటం సాధ్యం కాదు. భారత్‌లోని అక్రమ వలసదారులందరూ తమ దేశం నుంచి వెళ్లిన వారేనని బంగ్లాదేశ్ అంగీకరించటానికి సిద్ధంగా ఉంటేనే సమస్య పరిష్కారం అవుతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో అది అసాధ్యం. అసాం, బెంగాల్లో అక్రమ వలసల వల్ల ముస్లింల జనాభా పెరిగి ఉండొచ్చు. దానికంటే కీలకమైంది.. ముస్లింల్లో సంతానసాఫల్యత రేటు ఎక్కువగా ఉండటం. ముస్లింల జనాభా గణనీయంగా పెరగటానికి అదే ప్రధాన కారణం. విద్యావ్యాప్తి పెరుగుతున్న కొద్దీ, ఆరోగ్యచైతన్యం విస్తరిస్తున్న కొద్దీ అది అన్ని మతాల్లోనూ తగ్గుతోంది. 2000 సంవత్సరం నుంచి ముస్లింల్లో సంతానసాఫల్యతా రేటు గణనీయంగా తగ్గుతోంది. 1992--93 నాటికి అది 4.4 (ఒక మహిళ సగటున కనే పిల్లల సంఖ్య) ఉంటే 2021 నాటికి 2.36కి తగ్గింది. హిందువుల్లో అది 3.3 నుంచి 1.94కి తగ్గింది. తాజా కుటుంబ ఆరోగ్యసర్వేలో వివరాలు సమగ్రంగా వెల్లడైతే ముస్లింల సంతాన సాఫల్యతా రేటు తగ్గుదల ఇంకా స్పష్టంగా కనపడే అవకాశం ఉంది. నిజానికి భారత జనాభాతో పోల్చితే అక్రమ వలసదారుల సమస్య అంత తీవ్రమైంది కాదు. ఎక్కువలో ఎక్కువగా అరశాతానికి మించరు. వాళ్లందరూ శ్రమజీవులే. ఇక్కడి ఆర్థిక వ్యవస్థ ప్రగతికి తోడ్పడుతున్నవారే. చౌకగా శ్రమను అందిస్తున్నవారే. అక్రమ వలసజీవుల సమస్యను ఒక మతంతో ముడిపెట్టి ఆ మతానికి చెందిన వారందరినీ అభద్రతా భావంలోకి నెట్టివేయటమే అసలు ప్రమాదంగా మారుతోంది. దేశంలోని అన్ని సమస్యలకు మైనారిటీలను వేలెత్తి చూపటం వల్ల ప్రజాస్వామ్యమే ప్రమాదంలో పడుతుంది. కశ్మీర్‌లో పరిస్థితులూ, పశ్చిమాసియాలో పరిస్థితులూ ఎన్ని భావోద్వేగాలు కలిగించినా భారత్‌లోని మెజారిటీ ముస్లింలు వాటికి తీవ్రంగా ప్రభావితం కాలేదు. తీవ్రవాద చర్యల్లో పాల్గొన్న వారి సంఖ్య చాలా స్వల్పం. ఈ విషయాన్ని విస్మరించి వాళ్లని అనుమానంతో చూసి, వాళ్లకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకుండా చేసి, ప్రభుత్వ ఉద్యోగాల్లో తగిన చోటు లేకుండా చేస్తే సమస్యలను కొనితెచ్చుకోవటమే అవుతుంది. జనాభాలో ఏ మతం వాళ్లు ఎంత మంది ఉన్నారన్న దానికంటే ఎలాంటి మత సంకుచిత భావాలతో ఎంతమంది ఉన్నారన్నదే ప్రధానం. ముస్లింలను ఓటు బ్యాంకులుగా చూడటాన్ని విమర్శించిన వాళ్లు హిందువులను కనీవినీ ఎరగని రీతిలో మతప్రాతిపదికగా ఓటు బ్యాంకులుగా మార్చుకోవటం అంతకంటే అనర్థాన్ని తెచ్చిపెడుతుంది. రాజకీయాల్లో మత ప్రభావం పెరిగిన చోట ప్రజాస్వామ్యం క్షీణించటమే గానీ ఎదగటం ఎక్కడా జరగలేదు. మంచికీ చెడుకీ మతపరమైన ముద్రలు వేసేచోట లౌకిక దృష్టితో, హేతుబుద్ధితో చర్చలు తగ్గిపోతాయి. కొత్త ఆలోచనలు అడుగంటిపోతాయి. అవి లేని చోట మనవని చెప్పుకొనే నవీన ఆవిష్కరణలూ ఉండవు. సాంకేతిక ప్రగతీ కనపడదు. అనుకరణలే మిగులుతాయి.

# ఆవిర్భావం ప్రజల ఆకాంక్షల ఫలితం

**జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్వకుర్తిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ప్రజల దీర్ఘకాల పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలు మరియు ఆకాంక్షల ఫలితంగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన సేవలు చిరస్మరణీయమని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే, తెలంగాణ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



**ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, గ్రంథాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయాల్లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్పర్సన్ రత్నమాల, వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్ కౌన్సిలర్లు, నాయకులు ఆనంద్ కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ పురస్కరించికొని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎంతో మంది ప్రాణ త్యాగం వలన ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడం జరిగింది అన్నారు జెండా ఆవిష్కరణ అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి, ఉప సర్పంచి ఎర్ర శ్రీను, కార్యదర్శి గిరి, వార్డు సభ్యులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, దేవేందర్, జంగిలి ఆనంద్, గుద్దటి కిష్టల్, గోసుల కొండయ్య, మసిగుండ్ల వెంకటేష్, మారేపల్లి మంజుల శ్రీను, శిరుశనగండ్ల శేఖర్, రేవల్లి మానస రాజు, రవీందర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మట్ట భరత్, కాంగ్రెస్ నాయకులు ,కొయ్యల పుల్లయ్య, రేవల్లి రాజు, తుంగ శ్రీను, మట్ట నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణం ఒకరికి తీవ్ర గాయాలు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో

గుర్తు తెలియని వాహనం కారును ఢీకొనడంతో ,కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొని ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఢీకొన్న వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామ సమీపంలో జరిగింది. వంగూరు కు చెందిన యువకులు కల్వకుర్తి నుండి వంగూరుకు వెళు _న్న సమీపంలో అదుపుతప్పి చెట్టుకు ఢీకొని ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. మృతులు బాలు, ప్రవీణ్ గా గుర్తించారు. ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జూలపల్లిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**


తలకొండపల్లి మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దఈ సందర్భంగా సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, ఎందరో మహానుభావుల త్యాగాలు, సుదీర్ఘ ఉద్యమ స్ఫూర్తి ఫలితంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. నాడు ప్రజలు కన్న ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను నెరవేరుస్తూ నేడు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను సమగ్ర. అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, అందులో భాగంగా జూలపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలుపుతామని ఆయన తెలిపారు హాజరైన ప్రజా ప్రతినిధులు. ప్రముఖులు ఈ ఘనమైన వేడుకల్లో ఉప సర్పంచ్ ఇంద్రకంటి శ్రీశైలం, పంచాయతీ సెక్రెటరీ, వార్డు సభ్యులు సుమిత్ర ,రాఘవేంద్ర, శోభ ,అశోక్, అల్లాజీ గౌడ్, జగదీష్ గౌడ్, సంజీవ, ఉనేమ్మ లక్కర్ పాల్గొని ప్రసంగించారువీరితో మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు అంగన్‌వాడీ టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకలను ముగించారు

# ఉద్యమకారుల పోరాట ఫలితం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం

**గద్దర్ విగ్రహానికి పూలమాల వేసిన మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, తెలంగాణ ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల స్థూపానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ అనంతరం కల్వకుర్తి ప్రయాణికుల ప్రాంగణం వద్ద వేసవి ఎండా కాలం దృశ్య ఎండల దృష్టిలో పెట్టుకొని ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా 78 రోజులపాటు ఉచితంగా నిర్వహించిన అంబలి కేంద్రం మరియు చలివేంద్రం ముగింపు కార్యక్రమంలో పాల్గొని అక్కడ ఆర్య వైశ్య సంఘం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అక్కడి నుండి కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ చెందిన సల్మా మైనార్టీ కుటుంబం ఇల్లు లేక ఇబ్బందు పడుతున్నారని తెలుసుకొని వారి ఇంటి వద్దకు చేరుకుని ఇల్లు నిర్మాణం చేపిస్తానని చెప్పడం జరిగింది. కల్వకుర్తి నియోజకవర్గం లో అన్నదాతను ఆదుకోవాలని సమయానికి వడ్లను ,మొక్కలను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతు ఖాతాలో డబ్బులు వేయాలని కల్వకుర్తి తిరుపతి హైవే పైన వడ్లను ఎండపెట్టిన రైతుల వద్దకు వెళ్లి వారికి మద్దతుగా నిలవడం జరిగింది. అక్కడి నుండి ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురైన బీఆర్ఎస్ పార్టీ తర్నికల్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సురేష్ గౌడ్ ఇంటికి చేరుకొని ఆరోగ్య పరిస్తితి గురించి అడిగి తెలుసుకోనీ పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భావండ్ల మధు, కౌన్సిలర్లు రాము నాయక్, సుశీల, ఈశ్వరయ్య, మనోహర్ రెడ్డి, దారమోని గణేష్ ,ఆర్య వైశ్యులు శ్రీనివాసులు, ప్రసాద్, పూరి రమేష్, సర్పంచులు మరియు మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్ , మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**త్రిబుల్ ఐటి కి ఎంపికైన విద్యార్థులను సన్మానించిన సర్పంచ్ కృష్ణ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి త్రిబుల్ ఐటీ కీ ఎంపికైన ముగ్గురు విద్యార్థినిలను వారి తల్లిదండ్రులను గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు చిరంజీవి వెంకటరమణ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ రాష్ట్ర జాతీయ స్థాయిలో మార్చల గ్రామానికి పేరు తీసుకురావాలన్నారు. అలాగే ప్రతి విద్యార్థికి మా గ్రామం తరపున శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు మీకు ఉన్నత చదువులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నిజాముద్దీన్, పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు, కిషోర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లింగం, మల్లేష్, ఉపాధ్యాయులు నరసింహా, శ్రీను, యాదయ్య, గ్రామ పెద్దలు విద్యార్థినీలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వరం ముఖ్య మంత్రి సహాయ నిధి



**బాధితునికి ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన ఖలీల్ పాషా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అతని వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 3,50,000 మూడు లక్షల యాభై వేల రూపాయల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ ఎల్. ఓ. సి పత్రాన్ని కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా ఖలీల్ పాషా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో, ఎమ్మెల్యేతో పాటు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, కల్వకుర్తి మండల పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డిలు పాల్గొని బాధితుడి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు అనేక రకాలుగా కొండంత అండగా నిలుస్తోంది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం వల్ల మన ప్రాంతానికి ఎంతో మేలు జరుగుతోంది. అర్హులైన ప్రతి నిరుపేదలకు ప్రభుత్వ సహాయం అందేలా చూస్తామని అన్నారు, కార్యక్రమంలో, మాజీ జడ్పీటీసీ హరిదాసు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ నిజామోద్దీన్, తలసాని వెంకట చల్మారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేష్ రెడ్డి రేష్మ, భారతి సుధాకర్ రెడ్డి, దస్తగీర్, దున్న భాస్కర్, జంగయ్య గౌడ్, కుర్మయ్య, మరియు మార్చాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జాతీయ జెండా ఆవిష్కరించిన సీఐ వెంకట్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి ఎక్సైజ్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) జే. వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి అధికారులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు, పోరాటాలు జరిగాయని గుర్తుచేశారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు అసిప్ అలీ కి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మండల అధ్యక్షుడు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఆసిఫ్ అలీ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు గా నియమించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజలందరి పోరాట పటిమనే తెలంగాణ రాష్ట్రం

## జాతీయ జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 2న జరుపుకుంటాం 2014 జూన్ 2న తెలంగాణ భారతదేశపు 29వ రాష్ట్రంగా అధికారికంగా ఏర్పడింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహిస్తారు.తెలంగాణ ఏర్పాటుకు కారణం తెలంగాణ ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాల పాటు ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం చేశారు. ఉద్యోగాలు, నీటి వనరులు, నిధుల పంపకం, అభివృద్ధి వంటి విషయాల్లో అన్యాయం జరుగుతోందని భావించి ప్రత్యేక రాష్ట్రం కోరుకున్నారు.ముఖ్య ఉద్యమాలు1969లో తొలి తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది.తర్వాత అనేక సంవత్సరాలు ప్రజా ఉద్యమాలు కొనసాగాయి. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, రాజకీయ నాయకులు ఉద్యమంలో పాల్గొన్నారు.చివరకు భారత పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ఆమోదం పొందింది.ప్రముఖ నాయకులు



తెలంగాణ ఉద్యమంలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు, తెలంగాణ ఉద్యమకారులు, అన్ని సంఘాల నాయకులు, ముఖ్య పాత్ర పోషించారు.ఆయన నాయకత్వంలో ఉద్యమం వేగం పొందింది.అనంతరం సోనియాగాంధీ, కృషితో రాష్ట్రం ఏర్పడడానికి కారణమైంది. ఆవిర్భావ దినోత్సవ వేడుకలుజాతీయ పతాక ఆవిష్కరణసాంస్కృతిక కార్యక్రమాలు

విద్యార్థుల ప్రదర్శనలు ప్రభుత్వ పురస్కారాల ప్రదానం

తెలంగాణ సాంప్రదాయ కళల ప్రదర్శనలు తెలంగాణ ప్రత్యేకత రాజధాని ప్రసిద్ధ పండుగలు:బతుకమ్మ,బోనాలు

ప్రధాన భాష తెలుగు ఐటీ మరియు ఔషధ రంగాల్లో ప్రముఖ రాష్ట్రం తెలంగాణ,ప్రజలందరికీ మరొకసారి తెలంగాణ రాష్ట్ర విభవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, అవాంఛ నరసింహ రాజు రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ అంజయ్య గుప్తా, అజీమ్, జిల్లా నాయకులు రవీందర్ యాదవ్, పయ్యావుల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నయ్య, మీసేవ మల్లేష్, వార్డు నెంబర్ రాజేందర్, పోతుగంటి గణేష్, యాదయ్య, కృష్ణ, పోతగంటి సురేష్, బైండ్ల శేఖర్ పోతుగంటి రమేష్, శేఖర్

# కల్వకుర్తి నియోజకవర్గంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ కల్వకుర్తి మండలాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం తో కలిసి తెలంగాణ రాష్ట్ర సాధనకోసం అమరులైన అమరవీరులకు నివాళులు అర్పించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటుందని పేర్కొన్నారు.ఈ ప్రత్యేక సందర్భంలో రాష్ట్రస్థాయి నాయకులు,అధికారులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు కలిసి తెలంగాణ సాధనకు అంకితభావాన్ని వ్యక్తం చేస్తారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కేసీఆర్ కృషి,స్ఫూర్తిని గుర్తుచేసిన గోలి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ ఉద్యమాన్ని విజయవంతం చేయడంలో ఆయన చూపిన నాయకత్వం చిరస్మరణీయమని అన్నారు.రైతులు,యువత, మహిళల అభ్యున్నతి కోసం కేసీఆర్ అమలు చేసిన పథకాలు తెలంగాణ అభివృద్ధికి బాటలు వేసాయని పేర్కొన్నారు.అలాగే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ, వారి త్యాగాలు మరియు ఆశయాలు ప్రతి



తెలంగాణ పౌరుడికి స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. అమరవీరుల కలలను సాకారం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ప్రజల్లో ఐక్యత,సామరస్యం,అభివృద్ధి భావాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా స్వీయ గౌరవానికి,ఆత్మగౌరవానికి ప్రతీక అని వివరించారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను శాలువాతో సన్మానించి ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో ,ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ అమరవీరుల త్యాగాలకు వందనం.తెలంగాణ అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో, కల్వకుర్తి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామిక తెలంగాణ ఆశయాలు ఇంకా నెరవేరలేదు


**అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉంది : సామాజిక ఉద్యమకారుడు దేవన్న**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో, ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ పోరాటాల్లో ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పూర్వ విప్లవ ఉద్యమాల మిత్రుడు దేవన్న పేర్కొన్నారు.

మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, 1969 తెలంగాణ ఉద్యమం నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన వరకు జరిగిన పోరాటాల్లో వందలాది మంది అమరులయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ కోసం వివిధ దశల్లో పోరాడిన విప్లవ ఉద్యమ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు, పౌరహక్కుల ఉద్యమ నేతల పాత్ర చారిత్రాత్మకమని అన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం పోరాడిన కొండపల్లి సీతారామయ్య, సత్యమూర్తి, పులి అంజన్న, కొయ్యూరు అమరులు మహేష్, శ్యామ్, శీలం నరేష్, మల్లోజుల కోటేశ్వరరావు, ఆర్.కె. రామకృష్ణ తదితరులతో పాటు అనేక మంది విప్లవకారులు తమ జీవితాలను అర్పించారని పేర్కొన్నారు. అలాగే గోపి రాజన్న, డాక్టర్ రామనాథం, జాపా లక్ష్మీరెడ్డి, నర్రా ప్రభాకర్ రెడ్డి, పురుషోత్తం, ఆజాం అలీ వంటి పౌరహక్కుల ఉద్యమ నాయకుల సేవలు మరువలేనివని తెలిపారు. అమరుడు బాలగోపాల్, ప్రొఫెసర్ జి.ఎన్. సాయిబాబా, బెల్లి లలిత తదితరుల కృషి తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి బలాన్ని ఇచ్చిందన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా నినాదాలు మారుమోగినా రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రజలు ఆశించిన స్థాయిలో సమస్యల పరిష్కారం జరగలేదని అభిప్రాయపడ్డారు.

నిజమైన ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం ఇంకా పూర్తి కాలేదని, సామాజిక న్యాయం, ప్రజల హక్కులు, సమాన




అభివృద్ధి లక్ష్యాల సాధన కోసం యువతరం ముందుకు రావాల్సిన అవసరం ఉందని దేవన్న పేర్కొన్నారు. అమరవీరుల ఆశయాలను సాకారం చేయడమే వారికి నిజమైన నివాళి అవుతుందని అన్నారు.

## ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలి



**రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :**

తెలంగాణ రాష్ట్రంలోని ముదిరాజ్ కులస్తులను ప్రస్తుతం ఉన్న బీసీ–డీ వర్గం నుంచి బీసీ–ఏ కేటగిరీలోకి మార్చాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆసిఫాబాద్ పర్యటన ముగించుకుని రామగుండంలోని ఎన్టీపీసీ జ్యోతి పవన్‌లో స్థానిక నాయకులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో ముదిరాజ్ సామాజిక వర్గం రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన వెనుకబడిన వర్గంగా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో భాగంగా ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏ వర్గంలోకి మార్చే ప్రక్రియను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సామాజిక, విద్యా, ఆర్థిక రంగాల్లో ముదిరాజ్‌లకు మరింత అవకాశాలు కల్పించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

రాబోయే రోజుల్లో ముదిరాజ్ కులస్తులను సంఘటితం చేసి, విద్యావంతులను ఏకం చేసేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ ముదిరాజ్‌ను స్థానిక నాయకులు శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బల్ల సత్తయ్య, పిల్లి శివయ్య, మత్స్యశాఖ రాష్ట్ర నాయకులు సోమన్న, జిల్లా నాయకులు పిడుగు కృష్ణ ముదిరాజ్, దబ్బెట శంకర్ ముదిరాజ్, అప్పరాజు ప్రభాకర్ ముదిరాజ్, గొలుసు జ్యోతి నాగరాజు ముదిరాజ్, మంద రాజేష్, రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆకాంక్షలు నెరవేరలేదు..

**సామాజిక, ఆర్థిక తెలంగాణ కోసం మరో పోరు అవసరం**

**సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):**

సకల జనుల సమ్మె, అమరవీరుల త్యాగాలు, ప్రజల పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, అయితే రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకులు విఫలమయ్యారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కె. స్వామి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం గోదావరిఖనిలోని భాస్కర్‌రావు భవన్‌లో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం 1969 ఉద్యమం నుంచి మలిదశ ఉద్యమం వరకు అనేక మంది విద్యార్థులు, యువకులు, ఉద్యమకారులు ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని, జాతీయ స్థాయిలో తెలంగాణకు మద్దతుగా తీర్మానాలు చేయించడంతో పాటు ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొని ప్రజా సంఘాల ద్వారా విస్తృత పోరాటాలు నిర్వహించిందన్నారు. మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె, ఉద్యోగుల సమ్మెలు తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్ర సాధనకు దోహదపడ్డాయని తెలిపారు. రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా నిరుద్యోగ యువత, కార్మికులు, సాధారణ ప్రజలకు ఆశించిన ప్రయోజనాలు అందలేదని విమర్శించారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిన ఉద్యమ ఫలాలు ప్రజలకు చేరకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు. లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఇప్పటికీ పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక, ఆర్థిక తెలంగాణ సాధన కోసం మరో దశ పోరాటానికి ప్రజలు, కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ నగర కార్యదర్శి కె. కనకరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మార్కాపురి సూర్య, తాళ్లపెల్లి మల్లయ్య, తొడుపునూరి రమేష్ కుమార్, రెణికుంట్ల ప్రీతం, అసాల రమ, దుబాసి రేణుక, సిరిసిల్ల మల్లేష్, గంగారపు చంద్రయ్య, అసాల నవీన్, జెర్రీ, పోతుల దేవయ్య, వై. లెనిన్, జనగామ జగదీశ్వర్, జగన్, నాగరాజ్, గుంపుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ హితానికే సమతా గ్రంథాలయం



**డిప్యూటీ కమిషనర్ ప్రశంసలు..**

**యువత నైపుణ్యాభివృద్ధికి సహకారం అందిస్తామని హామీ**

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

సమాజ అభివృద్ధి, యువత జ్ఞాన వికాసమే లక్ష్యంగా సేవలందిస్తున్న సమతా గ్రంథాలయం పనితీరు అభినందనీయమని రామగుండం డిప్యూటీ కమిషనర్ నాయన వెంకటస్వామి ప్రశంసించారు. మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ లో భాగంగా 33 వ డివిజన్లో సందర్శించిన ఆయన, సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల, నగేష్‌ల సేవాభావాన్ని కొనియాడారు. ప్రభుత్వ సహాయం లేకుండానే సొంత ఖర్చులతో గ్రంథాలయాన్ని నిర్వహిస్తూ యువతకు విజ్ఞానాన్ని అందిస్తున్న తీరు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం చేపడుతున్న కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకుడు నగేష్ మాట్లాడుతూ, దాతలు ప్రభుత్వం సహకరిస్తే నిరుద్యోగ యువత, మహిళలకు ఉపాధి కల్పించే విధంగా పలు నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కుట్టు మిషన్, ఎంబ్రాయిడింగ్ వంటి స్వయం ఉపాధి కోర్సులతో పాటు ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా ఏఐ కంప్యూటర్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. గ్రంథాలయాలను నేటి తరం యువతను ఆకర్షించేలా ఆధునీకరించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ కమిషనర్ సూచించారు. పుస్తక పఠనంతో పాటు డిజిటల్ జ్ఞానాన్ని అందించే కేంద్రాలుగా గ్రంథాలయాలు మారాలని అభిప్రాయపడ్డారు. సమతా గ్రంథాలయానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్, బిల్ కలెక్టర్, ఈదునూరి మల్లేశం, పలువురు ప్రముఖులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మారం--చెరుకూరు రహదారి నిర్మాణానికి ప్రజా సంతకాల ఉద్యమం

**సుప్రీంకోర్టు, హైకోర్టులను ఆశ్రయిస్తాం**
**: ప్రజా పోరాట సమితి**



**అగ్ని ధార న్యూస్ ,(వాజేడు):**

వాజేడు మండలంలోని పేరూరు--ధర్మారం--చెరుకూరు రహదారిని తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేస్తూ ప్రజా పోరాట సమితి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ప్రజా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆ సంఘం అధ్యక్షుడు ముత్తేబోయిన మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా రవాణా, అత్యవసర వైద్య సేవలకు కీలకమైన ఈ రహదారిని ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక ర్యాంపుల నిర్వహణ, భారీ వాహనాల రాకపోకల కారణంగా రహదారి పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ మరమ్మతులు లేదా పునర్నిర్మాణ చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. ఇసుక రవాణా కోసం ప్రజలకు ఉపయోగపడే రోడ్లను ధ్వంసం చేసి, అనంతరం వాటి పునరుద్ధరణను విస్మరించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఇసుక మైనింగ్ కార్యకలాపాలకు సంబంధించి అటవీ శాఖ నుంచి అవసరమైన అనుమతులు తీసుకున్నారా లేదా అన్న విషయాన్ని ప్రభుత్వం ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. రోడ్డు దెబ్బతింటున్న సమయంలో స్పందించని అధికారులు, ప్రస్తుతం రహదారి నిర్మాణానికి వివిధ నిబంధనలను అడ్డంకిగా చూపడం సమంజసం కాదన్నారు. ప్రజల అవసరాల కంటే చట్టాల పేరుతో ఆలస్యం చేయడం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజలు చెల్లించే పన్నుల ద్వారానే ప్రభుత్వాలు నడుస్తున్నాయని, అధికారులకు జీతాలు అందుతున్నాయని గుర్తు చేసిన మహేందర్.. అదే ప్రజలకు కనీస రహదారి సౌకర్యం కల్పించకపోవడం విచారకరమన్నారు. అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడి వెంటనే రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని, లేకుంటే ప్రజా ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజా సంతకాల సేకరణ పూర్తయిన అనంతరం ప్రజా ఉద్యమ సారథి జాడి ఈశ్వర్ నేతకాని సూచనల మేరకు ప్రజా ప్రయోజనాల పరిరక్షణ కోసం సుప్రీంకోర్టు, హైకోర్టులను ఆశ్రయించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కుమ్మరి శ్రీనాథ్, గార రవి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పేదింటి కల సాకారశీ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు**
**ముఖ్యతిధులుగా సిద్దిపేట జిల్లా డీసీసీబీ అధ్యక్షురాలు తూముకుంట ఆంక్షా రెడ్డి**
**గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**





జగదేవపూర్ మండలం పీర్లపల్లి గ్రామంలో ఆరుగురు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు శ్రీపతి నవనీత,కొలిపాక పద్మ, దండు ప్రభాకర్,గొల్లపల్లి మహేష్, దేవి కరుణాకర్, దేవి ఎల్లయ్య ఇందిరమ్మ ఇండ్ల సర్పంచ్ ఓంప్రకాష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశిరెడ్డి రవీందర్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవంలో ముఖ్యతిధిగా సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు తూశీకుంట ఆంక్ష రెడ్డి రెడ్డి గజ్వేల్ ఎఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి చేతుల ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఆరోజుల్లో పేద ప్రజలకు ఇండ్లు నిర్మించలనదే ఇందిరమ్మ కల అన్నారు. పేదింటి కల సహకారం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఇండ్లు నిర్మించాలనదే లక్ష్యమని, గత ప్రభుత్వం హయాంలో పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా పేద ప్రజలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని మోసం చేసిందని అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం చరిత్రాత్మకమైన నిర్ణయమని అన్నారు. పేద ప్రజలు ఆదైర్యాపడవద్దని తప్పకుండ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల అభివృద్ధి తన ధ్యేయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ఉప సర్పంచ్ మల్లికార్జున్ రెడ్డి ధర్మారం మాజీ సర్పంచ్ బత్తిని మల్లేశం గొల్లపల్లి సర్పంచ్ కేశవమైన మహేందర్ యాదవ్ జగదేవపూర్ మాజీ సర్పంచ్ కొంపల్లి కరుణాకర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర రాము ఇమ్మడి శివలక్ష్మి జాంగిర్ ఎండి అజీజ్ చిక్కుడు సుధాకర్ పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ ఎండి ఆరిఫ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహమ్మదాబాద్ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వైద్యశాలల్లో సోమవారం ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. నంచర్ల గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఎస్. గాయత్రి దేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో తెలంగాణ ఉద్యమ చరిత్ర, రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పదో తరగతిలో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేఎం నారాయణ, మాజీ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బిక్షపతి, గ్రామ పెద్దలు మాజీ ఎంపిటిసి కిష్టయ్య యాదవ్,వార్డు సభ్యులు చిన్నారెడ్డి జోగు శ్రీను, జె. వీరాజీ, తిరుమలరెడ్డి, బి. రాజు, సాయి రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, జి లక్ష్మయ్య, జే వీరేందర్ జి ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దిన కేసీఆర్

**హైదరాబాద్ :** పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ అద్భుతమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. భారతదేశ చిత్రపటంలో తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని అంటున్న ముఖ్యమంత్రి ఏం చేస్తారో ప్రజలకు చెప్పాలి. మరి అద్భుతమైన సెక్రటేరియట్, అమరవీరుల స్థూపం, 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహం, కమాండ్ కంట్రోల్ సెంటర్ లను తొలగిస్తారా? లేకుంటే యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా రాష్ట్రాన్ని మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టును కూలుస్తారా?

## ఘనంగా ఆవిర్బావ దినోత్సవ వేడుకలు



**అగ్నిధారన్యూస్ కమాన్ పూర్**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు తాటికొండ శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 సంవత్సరాల పాటు ఉద్యమించిన ఏకైక పార్టీ అప్పటి టిఆర్ఎస్ నేటి టిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక తొలి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసిఆర్ ఈ తెలంగాణ ప్రాంత సర్వతోముఖ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని మిగితా రాష్ట్రలకంటే ముందు వరుసలో నిలిపారని అన్నారు. మన తెలంగాణ రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలంటే రాబోయే కాలంలో మళ్ళీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హత్య కేసు... నలుగురు నిందితులు అరెస్ట్

**సికింద్రాబాద్ :** మల్కాజిగిరి కమిషనరేట్, మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన హత్య కేసును పోలీసులు 24గంటల్లోనే ఛేదించారు. ప్రధాన నిందితుడు పంగ సాయి అఖిల్ తో పాటు మొత్తం నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు బేగంపేట్ ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి తెలిపారు. మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ మృతుడు శ్రవణ్ కుమార్ తన తండ్రితో కలసి వేడుకలకు డెకరేషన్ పనులు నిర్వహించేవారు. వీరి ఇంటి ముందే ఉండే నిఖిల్ బీటెక్ రెండవ సంవత్సరంలోనే చెడు సహవాసం, దుర్వ్యసనాలకు అలవాటు పడి తన చదువుకు స్వస్తి పలికాడు.

## భారత్ సైన్యంలోకి ఎంపికైన యువతులు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.**
**యువశక్తి ప్రోగ్రామ్ ద్వారా యువతకు ఉజ్వల భవిష్యత్తు**
**మరింత మంది యువతులు సైన్యంలో చేరేందుకు ముందుకు రావాలి**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి జూన్-02:**

పెద్దపల్లి యువశక్తి ప్రోగ్రామ్‌లో శిక్షణ పొందిన యువతులు సిలివెరి శ్రీజ, చిప్ప శశివర్షిణి భారత సైన్యంలో అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపికైన యువతులను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. దేశ సేవ కోసం భారత సైన్యం, భారత వైమానిక దళంలో చేరడం ఎంతో గౌరవప్రదమైన విషయమని అన్నారు. యువశక్తి ప్రోగ్రామ్‌లో శిక్షణ పొందిన ఇద్దరు యువతులు అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపిక కావడం జిల్లా యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా నుంచి మరింత మంది యువత, ముఖ్యంగా యువతులు భారత సైన్యం, వైమానిక దళం, నౌకాదళం వంటి రక్షణ రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకొని దేశ సేవలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. యువశక్తి ప్రోగ్రామ్ ద్వారా యువతకు అవసరమైన శిక్షణ, మార్గదర్శనం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు సహాయ సహకారాలు అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సాధించేందుకు ఈ కార్యక్రమం సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన యువతుల తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ జిల్లా అధికారులకు, యువశక్తి ప్రోగ్రామ్ నిర్వాహకులకు, శిక్షణ అందించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ లెంకల మహిపాల్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గజ్వేల్ ఎఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసిబి అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

జగదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో గజ్వేల్ ఎ ఎం సి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఇమ్మడి శివ లక్ష్మి జహంగీర్ ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధులుగా సిద్దిపేట జిల్లా డీసీసీబీ అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేందర్ రెడ్డి అష్ట ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మరిన్ని పదవులు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేసిరెడ్డి రవీందర్ రెడ్డి దయాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ కొంపల్లి కరుణాకర్ ధర్మారం మాజీ సర్పంచ్ మల్లేశం గొల్లపల్లి సర్పంచ్ కేశమైన మహేష్ యాదవ్ బాల్రెడ్డి దండే వెంకటేష్ , తాటిపాముల ఆంజనేయులు ఎండి అజీజ్ చిక్కుడు సుధాకర్ గాల్ రెడ్డి మిట్టపల్లి వెంకటేశం బింగి నర్సింలు శ్రీరామ్ సాయికుమార్ తుర్కపల్లి నాగరాజు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఉద్యమ త్యాగాల పోరాటల ఫలితమే తెలంగాణ ఆవిర్భవశీ

**బి ఆర్ యస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

గజ్వేల్ నియోజకవర్గం లోని జగదేవపూర్ మండల కేంద్రంలో బి ఆర్ స్ పార్టీ జగదేవపూర్ బి ఆర్ యస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ద నాగరాజు ఆధ్వర్యంలో జాతీయ జండా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ మాట్లాడుతూ అమరవీరుల ఉద్యమ త్యాగాల ఫలితమే తెలంగాణ ఆవిర్భావం ఆవిర్భవించిందని అన్నారు. ఉద్యమకారుల పోరాటాలు, కోట్లాది తెలంగాణ ప్రజల ఆకాంక్షల ఫలితంగా సాధించిన తెలంగాణ ఆత్మగౌరవాన్ని గుర్తు చేసుకుంటూ జగదేవపూర్ లో బి ఆర్ స్ పార్టీ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్ గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి ఉప సర్పంచ్ మచ్చ గణేష్ మాజీ ఎంపిటిసి కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ యస్ పార్టీ నాయకులు మచ్చ బాబు బత్తిని శ్రీనివాస్ బచ్చలి భాస్కర్ డబ్బు సంధ్య సాయికుమార్ ఎండి ఇస్మాయిల్ దాచారం బాల్ నరసయ్య శ్రీలత రామ్ చంద్రం కొంపల్లి మహేష్ తుర్కపల్లి అరుణ్ కుమార్ పనగట్ల గణేష్ వెంకటేశం బుద్ధ చిన్న సత్యం వెంకట్ రెడ్డి బాలకృష్ణ మనోజ్ శ్రీకాంత్ బిఆర్ఎస్ కార్యకర్తలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అగ్నిధార న్యూస్ కమన్పూర్**

కమాన్ పూర్ మండల కేంద్రం లోని స్థానిక బస్ స్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి మల్యాల తిరుపతి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్బంగా వేడుకలను ఘనంగా నిర్వహించరు ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురావేయడం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చినప్పటి నుండి అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి అయింది అని పేర్కొనారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు మండల కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది..

## డాలస్‌లో మహాత్మాగాంధీ స్మారక స్థలిని సందర్శించిన కోమటి జయరాం

**జాతిపితకు ఘన నివాళులు**

డాలస్: ఉత్తర అమెరికాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టిన కోమటి జయరాం... తొలిసారిగా అర్వింగ్ (డాలస్) లోని జాతిపిత మహాత్మా గాంధీ స్మారక స్థలిని సందర్శించారు. ఈ సందర్భంగా పూజ్య బాపూజీకి పుష్పాంజలి ఘటించారు. మహాత్మా గాంధీ మెమోరియల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర, గవర్నెన్స్ బోర్డు సభ్యులు అనంత్ మల్లవరపు...

# సంక్షేమం అభివృద్ధి మాలక్ష్యం

**జూన్ 2 నుంచి కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా...**
**1,54,598 మంది రైతులకు రూ.114 కోట్ల 4 లక్షల రైతు భరోసా నిధులు జమ...**
**1,39,760 కుటుంబాలకు గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్...**
**ఉచిత బస్సు ప్రయాణంతో జిల్లా మహిళలకు 193 కోట్లు ఆదా...**
**మహిళా సంఘాలకు రూ.507 కోట్లకు పైగా బ్యాంక్ లింకేజ్ రుణాలు...**
**93 వేల 659 మంది లబ్ధిదారులకు 252.22 కోట్ల చేయూత పెన్షన్ పంపిణీ...**
**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ...**





**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి జిల్లా**

మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా పెద్దపల్లి పరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లా స్థాయి వేడుకలు నిర్వహించారు. మొదట పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన తదుపరి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం సమీకృత కలెక్టరేట్ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల సమర్పించారు.

తదుపరి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

**ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ..**

రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా రక్షణ కల్పించే "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకాన్ని జూన్ 2 నుంచి అమలు చేస్తున్నామని తెలిపారు. కుటుంబ పోషకుడు మరణించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అభయహస్తం కార్యక్రమం కింద జిల్లాలో 9,823 కొత్త తెల్ల రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు 8,978 మంది కొత్త సభ్యులను పాత కార్డుల్లో చేర్చామని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో 1,18,953 మంది లబ్ధిదారులకు 4,73,691 గ్యాస్ సిలిండర్లను రూ.14.03 కోట్ల సబ్సిడీతో రూ.500కే అందించామని తెలిపారు. రెండో విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల చొప్పున మొత్తం 6 వేల ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగిస్తున్న 1,39,760 కుటుంబాలకు రూ.135.92 కోట్ల సబ్సిడీతో ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.

2025-26 ఆర్థిక సంవత్సరంలో 93,659 మంది లబ్ధిదారులకు రూ.252.22 కోట్ల చేయూత పింఛన్లు అందించామని తెలిపారు. నరేగా కింద రూ.18.21 కోట్ల వ్యయంతో 30,659 కుటుంబాలకు ఉపాధి కల్పించామని చెప్పారు. 2025-26 యాసంగి సీజన్‌లో 334 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రూ.767.09 కోట్ల విలువైన 3,23,773 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధరను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.

ఉద్యానవన శాఖ ద్వారా 3,472 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ చేపట్టి రూ.1.78 కోట్ల సబ్సిడీ అందించామని, సూక్ష్మ నీటి సేద్య పథకం కింద 1,162 ఎకరాలకు రూ.3.19 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. విద్యుత్ శాఖ ద్వారా జిల్లాలోని 74,157 వ్యవసాయ కనెక్షన్లకు రూ.382.65 కోట్ల సబ్సిడీతో 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. పీఎం కుసుమ్ పథకం కింద 9.5 మెగావాట్ల సామర్థ్యంతో విద్యుత్ ఉత్పత్తి యూనిట్ల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చుకున్నామని చెప్పారు. పీఎం సూర్యఘర్ పథకం కింద 1,094 సోలార్ రూఫ్‌టాప్‌లను 7.287 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 9 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. నందిమేడారం గ్రామాన్ని మోడల్ సోలార్ గ్రామంగా అభివృద్ధి చేస్తూ రూ.51.28 కోట్లతో 1,486 గృహాలు, 628 వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రోడ్లు, భవనాల అభివృద్ధికి ప్రభుత్వం భారీ స్థాయిలో నిధులు కేటాయించిందని, జిల్లాలో 102.06 కిలో మీటర్ల మేర 22 డబుల్ రోడ్ల విస్తరణకు రూ.921.93 కోట్లు మంజూరు చేయగా పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. రూ.497.03 కోట్లతో 17 వంతెనల నిర్మాణం, విస్తరణ పనులు చేపట్టగా 9 పూర్తయ్యాయని, వరదలతో దెబ్బతిన్న రహదారులను రూ.31.81 కోట్లతో పునరుద్ధరణ పనులు చేపట్టి 16 పనులు పూర్తి చేశామని అన్నారు.

పెద్దపల్లి--కాల్వ శ్రీరాంపూర్ మార్గంలో రూ.119 కోట్లతో నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు 75 శాతం పూర్తయ్యాయని, అలాగే రూ.160.30 కోట్లతో రామగుండం ఆసుపత్రి భవనం, రూ.104.81 కోట్లతో కోర్టు, ఇతర భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు

మెప్మా ఆధ్వర్యంలో 714 సంఘాలకు రూ.96.52 కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలు, 34,707 మంది వీధి వ్యాపారులకు రూ.68.32 కోట్ల పీఎం స్వనిధి రుణాలు, 994 సంఘాలకు రూ.21.11 కోట్ల స్త్రీనిధి ఆర్థిక సహాయం అందించామని అన్నారు. మత్స్య శాఖ ద్వారా 26,051 హెక్టార్లలో కోటి 58 లక్షల చేప పిల్లల విడుదలకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. ప్రమాదాల్లో మరణించిన 23 మత్స్యకార కుటుంబాలకు రూ.1.15 కోట్ల పరిహారం అందించామని చెప్పారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా 706 అంగన్‌వాడీ కేంద్రాల్లో 3,710 మంది గర్భిణీలు, 2,930 మంది బాలింతలు, 33,441 మంది చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. 153 మంది దివ్యాంగులకు పరికరాలు, 21 మందికి స్వయం ఉపాధి రుణాలు, 9 దివ్యాంగ జంటలకు వివాహ ప్రోత్సాహకాలు అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, డిసిపి రాంరెడ్డి, డిఆర్‌ఓ రాజేశ్వరి, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, నూగిళ్ల మల్లయ్య ,ఆర్డీఓ బి. గంగయ్య, కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, జిల్లా అధికారులు,మార్కెట్ చైర్మన్ లు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నంచర్ల లో



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :**

మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి ఎస్ గావిత్రీ దేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు జడ్పీహెచ్ఎస్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి రేణుక దేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం పదవ తరగతిలో మండల స్థాయిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువులతో సన్మానం సన్మానించారు ఈ కార్యక్రమంలో మహమ్మదాబాద్ మండల్ బి ఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు బిక్షపతి వార్డ్ నెంబర్స్, చిన్న రెడ్డి, మాధవులు, జి శ్రీనివాస్,గ్రామ పెద్దలు జి కిష్టయ్య యాదవ్, సాయి రెడ్డి, తిరుమలరెడ్డి, బి రాజు, డి వెంకటయ్య, జి లక్ష్మణ్, కె అంజి, బి హనుమంతు, జె చంద్రయ్య, అడివయ్య, నరసయ్య, వెంకటయ్య, చారి, జె అంజి, జై నవీన్ కుమార్, జి రాములు, పి రామచంద్రయ్య,యువకులు ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

మహమ్మదాబాద్ మండల వ్యాప్తంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డి, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎస్ఐ శేఖర్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి నరేందర్, కార్యాలయాల దగ్గర జాతీయ పతాకం ఎగురవేశారు.గ్రామ పంచాయితీ కార్యాలయాల దగ్గర ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ పతాకం ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర అమరవీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మదాబాద్ సర్పంచ్ రామ్ లాల్, డిప్యూటీ సర్పంచ్ పవన్ కుమార్, మాజీ ఎంపీపీ శాంతి రంగ్య నాయక్ ,రహీం, ప్రజా ప్రతినిధులు యువజన సంఘాల నాయకులు గ్రామ పెద్దలు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు

## జాతీయ పతాకావిష్కరణ చేసిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

గజ్వేల్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గజ్వేల్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేసిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగమురుతుల త్యాగఫలమే తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులుగా సుద్దాల రమేష్ గౌడ్

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి జిల్లా**




తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు,పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మాదం రజిని కుమార్ యాదవ్ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా సూచన మేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మెరుగు చందర్ కార్మిక జిల్లా అధ్యక్షులు గా సుద్దాల రమేష్ గౌడ్ ను నియమిస్తూ నియామక పాత్రని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల రాజ్యాధికారమే లక్ష్యంగా చేస్తున్న కృషిని చూసి ఆ పార్టీ లో చేరాను అన్నారు. కార్మిక జిల్లా అధ్యక్షులు గా నియమించిన మెరుగు చందర్ యాదవ్ కి తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు,పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మాదం రజిని కుమార్ యాదవ్ కి రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషాకి రాష్ట్ర,జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శాతవాహనలో మొదలైన మహిళా వ్యాయామ విద్య ప్రవేశ పరీక్షలు-26

**వ్యాయామ విద్యతో మహిళలకు బంగారు భవిష్యత్తు : ఆచార్య ఉమేష్**

**కరీంనగర్** : కరీంనగర్ లో శాతవాహన విశ్వవిద్యాలయం, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వ్యాయామ విద్య-2026 ప్రవేశ పరీక్షలను మూడవ రోజు విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మహిళలకు 100 మిటర్ల పరుగు పందెంతో పోటీలు ప్రారంభించి మాట్లాడుతూ మహిళలకు వ్యాయామ విద్య సువర్ణ అవకాశాలు కల్పిస్తుందని అనేక కళాశాలలో వ్యాయామ అధికారులుగా వారు సేవలందించవచ్చని మహిళల సీట్ల సంఖ్య పురుషులతో పోలిస్తే ఎక్కువని ఉపాధి అవకాశాలు కూడా చాలా మెరుగ్గా ఉన్నాయని మహిళా అభ్యర్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.సింథటిక్ ట్రాక్ నిర్మాణం పూర్తయినట్లయితే వచ్చే సంవత్సరం నుండి సాయంత్రం కూడా పరీక్షలు ఫ్లడ్ లైట్స్ వెలుగులో నిర్వహించుకోవడానికి వీలవుతుందని, అత్యాధునిక ట్రాక్ నిర్మాణం కొరకు కసరత్తులు ప్రారంభించామన్నారు. వ్యాయామ విద్య పరీక్షలలో ప్రతిభ చాటుతూ తెలంగాణ పిఈసెట్ 2026 కి అర్హత సాధించాలని కోరారు.వ్యాయామ విద్య ప్రవేశ పరీక్షల కన్వీనర్ ఆచార్య రాజేష్ కుమార్ మాట్లాడుతూ అభ్యర్థులకు అన్ని సౌకర్యాలతో పరీక్షలు నిర్వహిస్తున్నామని ఉదయం 6:30 వరకు పరీక్షలు ప్రారంభమౌతాయని, చివరిరోజు కావడంతో ఆలస్యం కాకుండా రావాలని తెలిపారు.మూడవ రోజు బ్యాచిలర్ వ్యాయామ విద్యలో 495 దరఖాస్తు చేసుకోగా అందులో 368 మంది ప్రవేశ పరీక్షలో పాల్గొనగా 127 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని అలాగే డిప్లమా వ్యాయామ విద్యలో 186 మంది దరఖాస్తు చేసుకోగా 124 మంది పరీక్షలకు హాజరవుగా 62 మంది గైర్హాజరయ్యారని శారీరిక సామర్థ్య పరీక్షల్లో భాగంగా మహిళా అభ్యర్థులు 100 మీటర్లు, 400 మిటర్ల పరుగు, షాట్ పుట్, లాంగ్ జంప్, హై జంప్ పోటీలు నిర్వహించామని శరీర నైపుణ్య పరీక్షలకు సంబంధించి ఫుట్ బాల్ , వాలీబాల్, ఖో ఖో,క్రికెట్ కబడ్డీ పరీక్షలు నిర్వహించి నైపుణ్య పరీక్షలను పూర్తి చేశారని తెలిపారు.ఈ వ్యాయామ విద్య పరీక్ష మూడవ రోజు శాతవాహన స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ నజీముద్దీన్ మునవర్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డా. కృష్ణ కుమార్, డాక్టర్ దీప్లా, డాక్టర్ జగన్, డా. సునిల్ రావు,ఆచార్య సునీల్ కుమార్, శాతవాహన పీడీ విజయ్ కుమార్,వివిధ విశ్వవిద్యాలయ వ్యాయామ అధికారులు, వ్యాయామ శిక్షకులు పాల్గొని పరీక్షలను నిర్వహించారు.

## కరీంనగర్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**కరీంనగర్** : అభివృద్ధిలో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించిన అధికారిక వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, తెలంగాణ ఉద్యమకారులు, స్వాతంత్ర్య సమరయోధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం ప్రజలనుద్దేశించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. వారి త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు.12 ఏళ్ల తెలంగాణ ప్రస్థానం గర్వకారణం..2014 జూన్ 2న సాకారమైన తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నం అభివృద్ధి,

## చీపునుంతల గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలంలోని చీపునుంతల గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె తెలంగాణ రాష్ట్రం సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గ్రామీణాభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పనలో గణనీయమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి, మాజీ వార్డు సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**రాజన్న సిరిసిల్ల** : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే జాతీయ జెండాను ఆవిష్కరించి జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు,సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.ప్రజల భద్రత,శాంతి పరిరక్షణ కోసం ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు.అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు,ఏ.ఓ పద్మ,సి.ఐ శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, రవీందర్, మొగిలి, రవి, ఆర్.ఐలు మధుకర్,సురేష్,ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కవితకు బీజేపీ కౌంటర్

**హైదరాబాద్** : తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ప్రాంతీయ విభేదాల మంటలు రాజుకుంటున్నాయి. ఇటీవల కల్వకుంట్ల కవిత స్థాపించిన తెలంగాణ రక్షణ సేన నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ నేతలను ఉద్దేశించి ఆమె చేసిన తీవ్ర వ్యాఖ్యలు ఇప్పుడు రెండు రాష్ట్రాల మధ్య పొలిటికల్ హీట్‌ను పెంచాయి. దీనిపై భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి గట్టిగా కౌంటర్ ఇవ్వడంతో ఈ వివాదం సరికొత్త మలుపు తిరిగింది. తెలంగాణ రక్షణ సేన (ఠఖీూ) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com